GET THE LATEST UPDATES AND NEWS DIRECTLY THROUGH THE WHATSAPP

JOIN NOW

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL



GST NO: 36ACPPF9587L2ZM    TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 126 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 గురువారం 17 జూలై 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




1959 - 2024

దివంగత షఫీఉల్లా ఖాన్

మాజీ మేనేజింగ్ ఎడిటర్

## వివరణ ఇవ్వడంలో ప్రధాని మోడీ

# విఫలం

### భారత్- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు

### మండిపడ్డ విపక్షనేత రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,జూలై23(సమయజ్యోతి):**



భారత్ -పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 సార్లు చెప్పారని, దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా ? కానీ అలా చెప్పలేరు. అయినా అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్టు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు ? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడం లేదు. అది వాస్తవం అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్టు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణుయుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధ విమానాలు కూలిపోయినట్టు- పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌డోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు- కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.

## మత ప్రాతిపదికన రిజర్వేషన్లు

# లేనేలేవు



### బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా తాత్సారం

- వెనకబాటుతనం ప్రాతిపదకిన గుర్తింపు
- పార్లమెంటులో ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ పెద్దలకు నివేదిస్తా
- ఢిల్లీలో మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,జూలై23(సమయజ్యోతి):**

తెలంగాణ ప్రభుత్వం పంపిన బిసి రిజర్వేషన్ల బిల్ ఆమోదించకుండా కేంద్రం ఆలస్యం చేస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్య ఉపాధి అంశాలతో పాటు, స్థానిక సంస్థల రిజర్వేషన్ల రెండు బిల్లులను ఆమోదించడం లేదన్నారు. బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం బిల్లును ఆమోదించకపోతే, ఒత్తిడి తెచ్చేందుకు మా వ్యూహం మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవని.. మతాలు ప్రాతిపదిక కాదన్నారు. వెనుకబాటు తనమే తమ ప్రాతిపదిక అని స్పష్టం చేశారు. గురువారం ఉదయం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను కలుస్తామని తెలిపారు.. సర్వే వివరాలు వివరిస్తామని స్పష్టం చేశారు.


మిగతా 2 లో




# బిసి బిల్లుకు బిజెపి మోకాలడ్డు

### టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్,జూలై23(సమయజ్యోతి):**

బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బీసీలకు వ్యతిరేకమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు బిఆర్ఎస్ మోకాలడ్డుతోందని విమర్శించారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడారు. తాము పంపిన బీసీ రిజర్వేషన్ల బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు భాజపా ససేమిరా అంటోందని.. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ఆ పార్టీకి ఇష్టం లేనట్లుగా ఉందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చడం ఎందుకు సాధ్యం కాదన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీలో భాజపా ఎమ్మెల్యేలు ఎందుకు అంగీకరించారని ప్రశ్నించారు.


## నక్షా లేని గ్రామాలకు

# తుదిరూపు

- ఐదు గ్రామాల్లో ప్రయోగాత్మక సర్వే
- 413 గ్రామాలకు నక్షాలు లేకన్న పట్టించుకోని బిఆర్ఎస్
- సర్వేపై అధికారులతో మంత్రిపొంగులేటి సమీక్ష

**హైదరాబాద్,జూలై23(సమయజ్యోతి):**

దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన ఆ ఐదు గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు తుదిరూపునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో రీసర్వేపై ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి వి. లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్‌సెటిల్ మెంట్ కార్యదర్శి జీతేష్‌గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు.




మిగతా 2 లో


## మహాలక్ష్మితో ఆర్టీసికి

# లాభాల పంట

- ఉచిత ప్రయాణంతో ఆర్టీసికి రూ.6680 కోట్ల ఆదాయం
- 200 కోట్ల ఉచిత ప్రయాణాలపై డిప్యూటి సిఎం వెల్లడి
- మహిళలకు శుభాకాంక్షలు చెప్పిన భట్టి

**హైదరాబాద్,జూలై23(సమయజ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ లోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో మహాలక్ష్మి సంబరాలు చేపట్టింది. ఉచిత బస్సు ప్రయాణాల వేడుకలకు డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హాజరయ్యారు. ఆర్టీసీ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ- సీఎం భట్టి రాష్ట్ర మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని పేర్కొన్నారు.200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ కార్యక్రమాలు ఏర్పాటు-చేసింది. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం.

## పార్లమెంట్‌లో

# ఆగని విపక్షాల రగడ

### మూడోరోజూ ఉభయసభలు వాయిదా

**న్యూఢిల్లీ,జూలై23(సమయజ్యోతి):**

ప్రభుత్వ మొండి వైఖరితో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా మూడవ రోజు ఎలాంటి చర్చ లేకుండా తుడిచిపెట్టుకుపోయాయి. బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ బుధవారం ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు ప్రదర్శిస్తూ చర్చ జరపాల్సిందేనని పట్టుబట్టాయి. బుధవారం ఉదయం ప్రారంభమైన వెంటనే ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి. తిరిగి సమావేశమైన వెంటనే మరో రెండుసార్లు వాయిదా పడ్డాయి. మంగళవారం కూడా పార్లమెంటు ఎలాంటి కార్యకలపాలను నిర్వహించలేదు. రాజ్యసభ ప్రారంభం కాగానే బీహార్ ఎస్ఐఆర్ సహా పలు అంశాలపై చర్చ జరపాలంటూ రూల్ 267 కింద ప్రతిపక్షాలు 25 నోటీసులిచ్చాయి. బెంగాలీ వలసకార్మికులపై వివక్ష మరియు దేశంలో పెరుగుతున్న విమాన ప్రమాద ఘటనలు సహా మరికొన్ని అంశాలను లేవనెత్తారు. అయితే ఈ నోటీ-సులను డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ రాయ్ తిరస్కరించారు. వెంటనే ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. శ్రీలంక నావికాదళం భారతీయ జాలర్లను అరెస్ట్ చేసిన అంశాన్ని లేవనెత్తేందుకు డిఎంకె ఎంపి వైకో యత్నించారు. అయినప్పటికీ ప్రభుత్వం మొండిపట్టు-దలతో చర్చకు తిరస్కరించింది. నిరసనల మధ్య ఎగువ సభ గురువారానికి వాయిదా పడింది. లోక్‌సభలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. వెల్‌లోకి దూసుకువెళ్లారు. మొదట ఛైర్మన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన కొంతసేపటికే సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు- ఛైర్మన్ ప్రకటించారు. ఎలాంటి చర్చ, కార్యకలాపాలు లేకుండా ఉభయ సభలు గురువారానికి వాయిదా పడ్డాయి.

## భారీ వర్షాల నేపథ్యంలో

# ప్రభుత్వం అప్రమత్తం

- వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం
- కూకట్‌పల్లిలో భారీగా ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్,జూలై23(సమయజ్యోతి):**

రాష్ట్రంలో.. ముఖ్యంగా హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 3 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేయడంతో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ దాసరి హరిచందన, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, మెట్రో వాటర్ వార్క్స్, ట్రాఫిక్ అధికారులతో మంత్రి సమీక్షించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లోని 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు- చేయాలని అధికారులను ఆదేశించారు.




2లో.

# హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

**మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం**

**హైదరాబాద్ సిపి సివి ఆనంద్ వెల్లడి**

**హైదరాబాద్,జూలై23(సమయజ్యోతి):**

హైదరాబాద్‌లో మరోసారి పోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. డ్రగ్ విక్రయిస్తున్న తొమ్మిది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కొకైన్ సరఫరా చేస్తున్న ఆరుగురు, మెఫిడ్రిన్ సరఫరా చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. హైదరాబాద్ సిపి సివి ఆనంద్ మీడియాతో మాట్లాడారు... ప్రేమ్ ఉపాధ్యాయ్ అనే వినియోగదారుడిని పట్టుకోవడంతోనే డ్రగ్ ముఠాగుట్టు రట్టు అయిందని, నిందితుల నుంచి మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. డ్రగ్స్ కేసులో రవి వర్మ, సచిన్ అనే ఇద్దరు కీలక వ్యక్తులను పట్టుకున్నామని, ఈ ఇద్దరి నుంచి కీలకమైన సమాచారం సేకరించామన్నారు. రవివర్మకు ముంబయికి చెందిన ముఠాతో సంబంధాలు ఉన్నాయని, ముంబయిలో వాహిద్ అనే వ్యక్తికి విదేశాల నుంచి కొకైన్ వస్తుందని, ముంబయిలోని వాహిత్ నుంచి నిందితులు హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకవస్తున్నారని ఆనంద్ పేర్కొన్నారు. నిందితుల నుంచి 286 గ్రాముల కొకైన్, 11 గ్రాముల ఎక్స్‌టసీ, తుపాకీ, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ కేసు వివరాలను సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.కాటేదాన్‌లో డ్రగ్స్ దందా చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన పవన్ భాటీ-ని కూడా అరెస్ట్ చేశాం. హేమ్‌సింగ్ అనే మరో వ్యక్తితో కలిసి పవన్ భాటీ- డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. నిందితులు ముందు జాగ్రత్తగా రివాల్వర్, బుల్లెట్లు- కూడా కొనుగోలు చేశారని సీపీ వివరించారు.

మొదటి పేజీ తరువాయి

# మహాలక్ష్మితో ఆర్టీసికి లాభాల పంట

**ఉచిత ప్రయాణంతో ఆర్టీసికి రూ.6680 కోట్ల ఆదాయం**

**200 కోట్ల ఉచిత ప్రయాణాలపై డిప్యూటి సిఎం వెల్లడి**

**మహిళలకు శుభాకాంక్షలు చెప్పిన భట్టి**

**హైదరాబాద్,జూలై23(సమయజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో మహాలక్ష్మి సంబరాలు చేపట్టింది. ఉచిత బస్సు ప్రయాణాల వేడుకలకు డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హాజరయ్యారు. ఆర్టీసీ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ- సీఎం భట్టి రాష్ట్ర మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని పేర్కొన్నారు.200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ కార్యక్రమాలు ఏర్పాటు- చేసింది. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణికులు 6680 కోట్లు- ఆదా చేసుకున్నారు వారికి శుభాకాంక్షలు. మునిగిపోతున్న పడవ ఎందుకు ఎక్కుతారని ఆరోజు అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లోకి వచ్చింది. మునిగిపోతున్న పడవ కాదు లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ. 200 కోట్ల మహిళా ప్రయాణికుల చార్జీలను 6680 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. భవిష్యత్తులో కూడా మీ చార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసే స్థాయికి ఆర్టీసీ ఎదిగింది. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసిందని డిప్యూటీ- సీఎం భట్టి చెప్పారు. ఆర్టీసీపై రవాణా శాఖ మంత్రి కొత్త విధానాలు ప్రవేశపెట్టారు. ఒకప్పుడు ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 62 శాతం ఉంటే.. ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. మహాలక్ష్మికి ముందు 45 లక్షల మంది ప్రయాణం చేస్తే.. ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం పెరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచన చేశారు. కాలుష్య రహిత నగరంగా మార్చడానికి నగరంలో ఉన్న 2800 బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావాలని ఆర్టీసీ కసరత్తు చేస్తోంది. ఇప్పుడు ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. ఇప్పటికే 3000 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్ ఇచ్చారు. ఇప్పటికే 11 శాతం ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు వచ్చాయి, దానిని పెంచుకుంటూ పోతున్నారు. మహాలక్ష్మి పథకం విరివిగా ఉపయోగించి 200 కోట్ల ప్రయాణాలు పూర్తి చేసుకొని మీరు అనేక ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకున్నారు, నగరాల్లో పనికి ఉపయోగించుకున్నారు, అవసరాల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్ళారు. మీరు 6680 కోట్ల రూపాయలు మీ కుటు-ంబాలకు అదా చేసుకున్నారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది. ఆర్టీసీలో కేవలం ప్రయాణమే కాదు.. ఆర్టీసీ బస్సులకు యాజమానులను చేశాం. వడ్డీలేని రుణాలు ద్వారా బస్సులు కొనుగోలు చేయించారు. 150 మహిళా సంఘాల ఆర్టీసీ బస్సు యజమానులకు కోటి రూపాయల చెక్కులు ఇటీ-వలే అందించాం. ఇప్పటికే 25 వేల కోట్ల వడ్డీలేని రుణాలు మహిళలకు అందించాం. ఈ 5 ఏళ్లలో లక్ష కోట్లు- మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తాము. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల కోట్ల రూపాయలతో రోడ్ల మరమత్తులు ,అభివృద్ధి చేయడానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నారు. దీని ద్వారా రవాణా మరింత అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ- సీఎం తెలిపారు.

# పదేళ్లలో ఆర్టీసిని నిర్వీర్యం చేశారు

**ఓ దశలో ఆర్టీసీ మనుగడపైనా ఆందోళన**

**ఇప్పడిప్పడే సంస్థను లాభాల్లోకి తెస్తున్నాం**

**200 కోట్ల ప్రయాణాల పూర్తి వేడుకల్లో మంత్రి పొన్నం**

**హైదరాబాద్,జూలై23(సమయజ్యోతి):**



గత 10 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను నిర్వీర్యం చేశారని, ఓ సమయంలో ఆర్టీసీ ఉంటుందా అన్న ఆందోళనకర పరిస్థితి ఉండేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల్లోకి వస్తుందని తెలిపారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీ ఉద్యోగుల పైసలు వాడుకున్న పరిస్థితి ఉండేదని, ఇప్పుడు వారికి డబ్బులు చెల్లిస్తున్నాం అని చెప్పారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసిందన్నారు. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుందని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంజీబీఎస్ బస్టాండ్‌లో ఆర్టీసీ వేడుకలునిర్వహించింది. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ వేడుకలకు మంత్రి పొన్నం హాజరై మాట్లాడారు.200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణం పూర్తయిన సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన 2023 డిసెంబర్ 9న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా శాసన సభ వేదిక మహాలక్ష్మి పథకం ప్రారంభించుకున్నాం. ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్నాం. ఈ పథకం విజయవంతం కావడానికి కృషి చేసిన ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లకు అభినందనలు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఎక్కడికి వెళ్లాలన్నా ఉచితంగా వెళ్తున్నారు. ఉద్యోగాలు, షాపింగ్, దేవాలయాలు... ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత ప్రయాణం ఉపయోగించుకుంటున్నారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీని నిర్వీర్యం చేశారు. ఆర్టీసీ ఉంటుందా అని కూడా అనుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆర్టీసీ నష్టాల నుండి లాభాల్లోకి వస్తుంది. కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాం, నియామకాలు చేస్తున్నాం అని మంత్రి పొన్నం తెలిపారు. సంస్థ పరిరక్షణ ప్రయాణికుల సౌకర్యం ఉద్యోగుల సంక్షేమం నినాదంతో ఆర్టీసీ ముందుకు పోతుంది.ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు-బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసింది. ఇటీవల 150 బస్సులకి కోటి రూపాయల చెక్కులు కూడా అందజేసాము. గతంలో 45 లక్షల మంది ప్రయాణం చేస్తే ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. 60 శాతం ఉన్న ఆక్యుపెన్సీ ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. ఆర్థిక విధ్వంసం తరువాత ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుంది. ఈరోజు 97 బస్సు డిపోలు, 324 బస్ స్టేషన్లలో 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు 6680 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహిస్తున్నాం అని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు.

# పార్టీ అన్నాక విభేదాలు సర్వసాధారణం

**అన్ని పార్టీల్లోనూ విభేదాలు ఉన్నాయి**

**ఈటెల, బండి వ్యవహారంపై ధర్మపురి వ్యాఖ్య**

**న్యూఢిల్లీ,జూలై23(సమయజ్యోతి):**

పార్టీ అన్నాక వ్యక్తులు, వారి మధ్య విభేదాలు సహజమని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఇది అన్ని పార్టీల్లోనూ ఉందన్నారు. కుటుంబ పార్టీల్లో కూడా అన్నా చెల్లెళ్లకు, కూడా విభేదాలు ఉన్నాయని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ , మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ వివాదంపై ధర్మపురి అరవింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల్లో నేతల మధ్య ఉన్న వైరంపై కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. బుధవారం అరవింద్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో రాజగోపాల్ రెడ్డి ఏం చేస్తున్నాడు.. ఆ పార్టీ హై కమాండ్ ఏం చేస్తోంది. అలాగే కొండా మురళి, కొండా సురేఖలు ఏం చేస్తున్నారు. బీఆర్ఎస్‌లో కవిత, కేటీ-ఆర్ ఏం చేస్తున్నారు. పార్టీ అన్నాక కొన్ని వివాదాలు నడుస్తూ ఉంటాయి. బీజేపీ పాత అధ్యక్షుడు, కొత్త అధ్యక్షుడు కలిసి ఈటెల రాజేందర్, బండి సంజయ్‌ల విషయంలో కూర్చొని మాట్లాడాలని సూచించారు. అవసరమైతే బీజేపీ అధిష్టానం పెద్దలు మాట్లాడాలని చెప్పుకొచ్చారు. ఈటెల, బండి సంజయ్‌ల విషయంలో బీజేపీ కేంద్ర హై కమాండ్ నోడల్ ఎంక్వయివరీ కమిషన్ వేసుకోవాలని సూచించారు. రాజాసింగ్ ఎక్కడున్నా తాము గౌరవిస్తామని.. ఆయన ఐడియాలాజికల్ మ్యాప్ అని అభివర్ణించారు. ఆయన సస్పెండ్ కాలేదని.. రిజైన్ చేశారని గుర్తుచేశారు. రాజాసింగ్ రేపు పార్టీ సభ్యత్వం కోసం మిస్డ్ కాల్ ఇస్తే మెంబర్‌షిప్ తీసుకోవచ్చని సూచించారు. కొన్ని విషయాల్లో మనస్థాపం చెంది రాజాసింగ్ రాజీనామా చేశారని చెప్పుకొచ్చారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు ఒక్కొక్కరికి రెండు నియోజకవర్గాల బాధ్యతలు ఇవ్వాలని ఎంపీ అరవింద్ కోరారు. ఎంపీలు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని.. ఫలితం చూపించకపోతే పక్కకు పెట్టాలని అన్నారు. ఏ పార్టీకైనా కార్యకర్తలు కీలకమని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు అయ్యే సమయం ఇదని ఉద్ఘాటించారు. ఇందూరు జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని తాము గెలుస్తున్నామని జోస్యం చెప్పారు. తెలంగాణలో వచ్చేవి కార్యకర్తల కోసం జరిగే ఎన్నికలని.. బీజేపీ శ్రేణులు ఈ విషయాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. తమ కార్యకర్తలను నాయకులుగా చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎంపీ ధర్మపురి అరవింద్ పిలుపునిచ్చారు.

మొదటి పేజీ తరువాయి

# నక్షా లేని గ్రామాలకు తుదిరూపు

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి , ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాల్లో డ్రోన్ /ఏరియల్ మరియు ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ రోవర్ పద్ధతుల్లో సర్వే నిర్వహించామని తెలిపారు. నిబంధనల ప్రకారం భూ యజమానులకు నోటీసుల జారీ చేయడం, గ్రామ సభలు నిర్వహించి యజమానుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ఐదు గ్రామాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలోపెట్టు-కొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు- చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల మనోభావాలు, ఆలోచనలకు అనుగుణంగా వారు సంతృప్తి చెందేవిధంగా నక్షా మ్యాప్ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏం చేసినా అంతిమంగా సామాన్య ప్రజలు, రైతుల సంతోషమే ప్రధానమన్నారు. భూములు అమ్మకం, కొనుగోలు సందర్భంలో హద్దులతో కూడిన సర్వే మ్యాప్ ను ఖచ్చితంగా జత పరచాలని అలాగే దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో భూములకు కూడా భూదార్ నెంబర్ కేటాయించాలని భూభారతి చట్టంలో స్పష్టం చేయడం జరిగిందని ఈ ఐదు గ్రామాలలో ఈ రెండు అంశాలను అమలు చేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ ఐదు గ్రామాలలో ఐదు గుంటలకు పైగా ఉన్నభూములకు కొత్తగా సర్వేనెంబర్లు ఇవ్వాలని, అలాగే రెవెన్యూ, ఫారెస్ట్, దేవాదాయ, వక్ఫ్ భూములు ఉంటే వాటి వివరాలను కూడా రికార్డులలో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మి, ఐదు గ్రామాలకు చెందిన ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్లు, సర్వే నిర్వహించిన ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు..

# ఆపరేషన్ సిందూర్‌పై 29న చర్చ

**బిఎసిలో అంగీకరించిన ప్రభుత్వం**

**న్యూఢిల్లీ,జూలై23(సమయజ్యోతి):**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తున్న పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అంశాలపై జులై 29న ఉభయ సభల్లో సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్టు తెలుస్తోంది. లోక్‌సభలో 16 గంటలు, రాజ్యసభలో 9 గంటల పాటు- దీనిపై ఎంపీలు మాట్లాడనున్నట్టు- ఆంగ్లమీడియా కథనాలు వెల్లడించాయి. బుధవారం జరిగిన పార్లమెంట్ బిజినెస్ అడ్వైజరీ కమిటీ- (బీఏసీ ) సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. జమ్ముకశ్మీర్ లోని పహల్గాంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉగ్రదాడి జరగ్గా, ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్, పీవోకే లోని ఉగ్రశిబిరాలే లక్షంగా మెరుపు దాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంలో కీలక ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది.దీనికి ప్రతిగా పాకిస్థాన్ కూడా భారత్ పైకి డ్రోన్లు, క్షిపణలు పంపించింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజుల పాటు- భీకర ఘర్షణ వాతావరణం నెలకొంది. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది.అయితే ఈ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని తానే ముగించానంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే ప్రకటించుకుంటు-న్నారు. దీంతో అగ్రరాజ్య ఆరోపణలపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరపాలని కాంగ్రెస్‌సహా విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలు, పహల్గాం దాడి వెనుక నిఘా వైఫల్యం వంటి ఆరోపణలప భారత ప్రధాని నరేంద్రమోడీ సమాధానం చెప్పాలని పట్టు-బడుతున్నాయి. విపక్షాల నిరసనలతో పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో దీనిపై చర్చకు తాజాగా తేదీని నిర్ణయించారు. ప్రస్తుతం ప్రధాని మోడీ విదేశీ పర్యటనకు వెళ్లారు. మాల్దీవులు, యూకే పర్యటన ముగించుకొని జులై 26న స్వదేశానికి తిరిగొస్తున్నారు. దీంతో జులై 29న లోక్‌సభలో జరిగే చర్చలో ప్రధాని పాల్గొనే అవకాశాలు ఉన్నట్టు- తెలుస్తోంది.

మొదటి పేజీ తరువాయి

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేనేలేవు

తమ తరపున పార్లమెంట్ లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరతమన్నారు. అలాగే సర్వే కోసం జరిగిన పక్రియ పై కాంగ్రెస్ ఎంపీలకు వివరిస్తామని వెల్లడించారు. జనగణనలో కులగణన చేర్చాలని.. జనగణనలో కులగణన ఎలా చేయొచ్చు.. దేశానికి తెలంగాణ మోడల్ గా నిలిచిందో వివరిస్తామన్నారు. తాము చేసిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తమ కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడించారు. కేంద్రం రిజర్వేషన్లను ఆమోదించాలని.. అందుకే కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు. అవసరం అయితే కూటమి నేతలను కూడా కలుస్తామని చెప్పారు. సోషల్ జస్టిస్‌కు అందరూ సహకరించా లని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గుజరాత్, యూపీ, మహారాష్ట్రలో ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి. అక్కడ ముస్లిం రిజర్వేషన్లు తొలగించి బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలి. బీజేపీ నేతలు వితండ వాదం చేస్తున్నారు. ఒక ఇంటర్వ్యూలో ముస్లిం రిజర్వేషన్లు అమలు చేస్తాం అని అమిత్ షా అన్నారు. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా..? కేంద్రం తక్షణమే బిల్లును ఆమోదించాలి. సర్వేను శాసన సభలో ప్రవేశ పెట్టి పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం ఇచ్చాం. వ్యక్తుల వ్యక్తిగత వివరాలను బహిరంగ పరచలేదు. 3.9 శాతం ప్రజలు తమకు ఏ కులం లేదని డిక్లేర్ చేశారు. ఎక్స్పర్ట్ కమిటీ- ఇచ్చిన రిపోర్ట్ ను రోడ్ పై పెట్టలేం. ఫస్ట్ క్యాబినెట్ ముందు పెట్టాలి. శాసన సభలో ప్రశ్నిస్తే.. సమాధానం చెప్తాం. అడిగిన వివరాలు ఇస్తాం. పబ్లిక్ డొమైన్ లో పెట్టేటప్పుడు.. అన్ని న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తాం. క్యాబినెట్‌లో చర్చించి, శాసన సభలో ప్రవేశ పెడతాం. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవు. మతాలు ప్రాతిపదిక కాదు. వెనుకబాటు తనమే మా ప్రాతిపదిక. బీజేపీ తొండి వాదన చేస్తోంది. తమ దగ్గర రీసెర్చ్ అండ్ అనాలసిస్ వివరాలు ఉన్నాయని సిఎం వివరించారు.


**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on X @SCRailwayindia

ద.మం. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును

PUB/0888

**ఇ-టెండర్ నోటీసు నెం. C-SG-PT-MSDAC-01 తేదీ 21.07.2025**

DY.CSTE/ప్రాజెక్ట్స్/టెలి/ఎస్సీ నటన మరియు తరపున భారత అధ్యక్షుడు ఈ క్రింది పని కోసం ఇ-టెండర్లను ఆహ్వానిస్తుంది.

టెండర్ సంఖ్య మరియు తేదీ: C-SG-PT-MSDAC-01 నాటి 21.07.2025 పని పేరు: (i) నాందెడ్, పర్భానీ, పర్నా, మడ్‌ఖెడ్ స్టేషన్ వద్ద ఉన్న ట్రాక్ సర్క్యూట్‌లకు డ్యూయల్ డిటెక్షన్లో మల్టీ సెక్షన్ డిజిటల్ యాక్సిల్ కౌంటర్ (ఎంఎస్‌డిఎసి) పూర్తి వ్యవస్థను అందించడం.
(ii) మల్టీ సెక్షన్ డిజిటల్ యాక్సిల్ కౌంటర్ (ఎంఎస్‌డిఎసి) పూర్తి వ్యవస్థను డ్యూయల్ డిటెక్షన్ ఇన్ ఇప్పటికే ఉన్న ట్రాక్ సర్క్యూట్లకు సిర్పిషివాపూర్, వాషిమ్ మరియు మాటెక్డి స్టేషన్ వద్ద నాందెడ్ డివిజన్ ద్వారా వస్తువుల సైడింగ్/లూప్ లైన్. అంచనా వేసిన ప్రాజెక్ట్ ఖర్చు: 26,81,68,782.70 బిడ్ భద్రత: 14,90,900 పని పూర్తి కాలం: 12 నెలలు బిడ్ ముగింపు తేదీ (బిడ్ గడువు తేదీ): 15.00 గంటలకు బిడ్ గడువు వద్ద బిడ్ ప్రారంభ తేదీ: 22.08.2025 15.00 గంటల తర్వాత ఆఫర్ యొక్క చెల్లుబాటు: 120 రోజుల బిడ్ క్లోజింగ్ ఖర్చు: 0 0.

అన్ని బిడ్డింగ్ ఇండియన్ రైల్వే ఇ-టెండరింగ్ పోర్టల్ www.ireps.gov.in లో ఉంది. ఈ టెండర్‌కు వ్యతిరేకంగా మాన్యువల్ ఆఫర్‌లు అనుమతించబడవు.

DY. చీఫ్ సిగ్నల్ మరియు టెలికాం ఇంజనీర్/ప్రాజెక్ట్స్/టెలి/ సెకండరాబాద్

A1093

మరింత టెండర్ షరతులు/వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్ లోడ్ చేయడానికి, దయచేసి వెబ్‌సైట్‌ను https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద సందర్శించండి


మొదటి పేజీ తరువాయి

# బిసి బిల్లుకు బిజెపి మోకాలడ్డు

బిల్లు ప్రతిపాదన దిల్లీకి చేరేసరికి ఎందుకు మాట మారుస్తున్నారో చెప్పాలన్నారు. భాజపా జాతీయ నాయకత్వం.. తమ అభిప్రాయాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి నోటితో పలికిస్తూ పలాయనం చిత్తగిస్తోంది. బీసీ బిల్లు కోసం పార్లమెంట్‌ను స్తంభింపజేస్తాం. ఈ నెల 25న జరగనున్న ఓబీసీల సదస్సులో రాహుల్ గాంధీ బీసీ గొంతు-కై- నిలవబోతున్నారు. బీసీ వ్యతిరేక పార్టీలైన భాజపా, భారత రాష్ట్ర సమితి నుంచి బీసీలంతా బయటకు రావాలని మహేశ్‌కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.

మొదటి పేజీ తరువాయి

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం

**వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు**

**అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం**

**కూకట్‌పల్లిలో భారీగా ట్రాఫిక్ జామ్**

**హైదరాబాద్,జూలై23(సమయజ్యోతి):**

రాష్ట్రంలో.. ముఖ్యంగా హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 3 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేయడంతో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ దాసరి హరిచందన, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, మెట్రో వాటర్ వార్క్స్, ట్రాఫిక్ అధికారులతో మంత్రి సమీక్షించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లోని 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు- చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత వారం కురిసిన వర్షాలకు నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయని, మరోసారి అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులతో హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఈ క్రమంలో అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మూడు రోజుల పాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ అప్రమత్తం అయ్యారు. నగరంలో ఎక్కడ ఇబ్బంది లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్‌లో ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఏస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయని మరోసారి అలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. కాగా, భాగ్యనగరానికి వాతావరణ శాఖ భారీ వర్షసూచన చేసింది. భారీ వర్షం నేపథ్యంలో ఐటీ- ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ కల్పించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు దిశానిర్దేశర చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సహకరించాలని ఐటీ-కంపెనీలను కోరారు పోలీసులు. మరోవైపు.. హుస్సేన్ సాగర్‌కు భారీగా వరద పో-టె-త్తింది. ఎగువ ప్రాంతాల నుంచి ట్యాంక్‌బండ్‌కు భారీగా వరద చేరుకుంది. జీడిమెట్ల, కూకట్‌పల్లి, పికెట్ నాలాల నుంచి హుస్సేన్ సాగర్‌కు వరద ప్రవాహం ఎక్కువగా ఉంది. హుస్సేన్ సాగర్ ప్రస్తుత నీటిమట్టం 513. 34 మీటర్లుగా ఉంది. ఫుల్ ట్యాంక్ లెవెల్ చేరువలోకి హుస్సేన్ సాగర్ చేరుకుంది. తూముల ద్వారా నీటిని వదులుతున్నారు అధికారులు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. ఇదిలావుంటే హైదరాబాద్‌లో ఉదయం నుంచి ముసురు వానతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కూకట్‌పల్లిలో ముస్లిం గ్రేవ్ యార్డ్ వద్ద రోడ్డు కొట్టుకుపోయి మ్యాన్‌హోల్ బయటకు తేలింది. దీంతో స్థానికంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వై జంక్షన్ నుంచి కూకట్‌పల్లిలోని భాజపా కార్యాలయం వరకు వాహనాలు నిలిచిపోయాయి. ఓ అంబులెన్సు ట్రాఫిక్‌లో చిక్కుకుంది. భరత్‌నగర్ వంతెన పైనా ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

# 26న బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధన దీక్ష

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి హనుమకొండ

భారతదేశ చరిత్రలో సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనం జూలై 26, 1902లో తొలిసారిగా బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను కల్పిస్తూ 50 శాతం రిజర్వేషన్ అమలు చేసిన గొప్ప నేత ఛత్రపతి సాహూ మహారాజ్, ఆయన తాత ఛత్రపతి శివాజీ మహారాజ్ పౌరుషాన్ని, జ్ఞానాన్ని వారసత్వంగా పొంది, భారత మూలవాసుల హక్కుల కోసం పోరాటం చేసిన నిజమైన యోధుడిగా చరిత్రలో నిలిచారని, తెలంగాణ బీసీ మహాసేన రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్, రాష్ట్ర కో కన్వీనర్ గొల్లపల్లి వీరస్వామి అన్నారు. వారి స్ఫూర్తితోనే, బీసీలు కూడా తమ న్యాయమైన హక్కులను సాధించేందుకు పోరాటం చేయాల్సిన అవసరమ ఉంది. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం స్థానిక ఎన్నికల రిజర్వేషన్ ప్రకటించడం అభినందనీయమే కానీ, దానికి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్ చేస్తూ జూలై 26, రిజర్వేషన్ డే సందర్భంగా, 42 మంది బీసీ ప్రతినిధులతో, 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం దీక్షకు "చెబితే కాదు, తెలిస్తే రావాలి. నీకోసం, నాకోసం ఆరాటం కాదు ు భవిష్యత్తు తరాల హక్కుల కోసం పోరాడాలి" అన్నారు.బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం అందాలని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో సుధాకర్ ముదిరాజ్, నలుబాల రవి కుమార్, జూకంటి రవీందర్, నారాయణగిరి రాజు, పెద్దోజు వెంకటాచారి, తాటికొండ సద్గుణ, కర్రే చంద్రశేఖర్, నలుబొల అమరేందర్, గణేష్, అనిశెట్టి సాయి తేజ, నలుబోల సంజయ్ కుమార్, రాపోలు అశోక్, ఉదయ్ సాయి, మహేష్, కంజుల స్వప్న రాణి, మాధవి, స్వాతి, ప్రసన్న పాల్గొన్నారు.



# మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఎంతో ఉపయోగం

## : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా- సిరిసిల్ల ఆర్టీసి సంబరాలు..

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

మహాలక్ష్మి పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం మొట్టమొదటి సారిగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్నది. 2023 డిసెంబర్ 9 నుంచి మహాలక్ష్మి పథకం అమల్లోకి రాగా.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల టికెట్లపై ఉచిత బస్ ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో సంబరాలు నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయి, మాట్లాడారు. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో బస్సులు నిర్వహించే సంస్థలు లేవని గుర్తు చేశారు. తెలంగాణ, కర్ణాటకలో మాత్రమే మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని అందిస్తున్నారని వెల్లడించారు. జిల్లాలోని మహిళలు దాదాపు 20 నెలల కాలంలో మూడు కోట్ల ఉచిత టికెట్లపై ప్రయాణం చేశారని వెల్లడించారు. దీంతో వారికి 110 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని తెలిపారు. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఆదా అవుతున్న డబ్బులను పిల్లల ఆరోగ్యం,



ఉన్నత చదువులు, పొదుపు ఇతర మార్గాల్లో పెట్టాలని సూచించారు. మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఆయా డీఎంలు, ఆర్టీసీ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.సిరిసిల్ల ఆర్టీసీ డిపో ఎదురుగా ఉన్న స్థలాన్ని మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు మహిళలు 200 కోట్ల ఫ్రీ టికెట్స్తో ప్రయాణం చేశారని, వాటి విలువ రూ.6,680 కోట్లు అని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తున్న పలువురు మహిళలను కలెక్టర్, డీఎంలు, అధికారులు సన్మానించారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై విద్యార్థులకు వ్యాస రచన ఇతర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. సంబురాల్లో సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఏ ప్రకాశరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితులకు కలెక్టర్ ఆర్థిక సహాయం

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

జిల్లాలోని ఇద్దరు క్యాన్సర్ బాధిత మహిళలకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థిక సహాయం అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన నిరంక స్వప్న(లత), కోనరావుపేట మండలం వట్టెంల పరిధిలోని అజ్మీరా తండాకు చెందిన అజ్మీరా కళ క్యాన్సర్ తో ఇబ్బంది పడుతున్నారు. తమ వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని వారు బుధవారం జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు విన్నవించగా, స్పందించిన కలెక్టర్ ఆ మహిళలకు ఆర్థిక సహాయం అందజేశారు. అజ్మీరా కళకు రూ. లక్ష సహాయం, నిరంక స్వప్న(లత), రూ. 75 వేల ఆర్థిక సహాయం చెక్కులను కలెక్టర్ అందజేశారు. తమ ఇబ్బందుల పై వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ కు ఆయా మహిళల కుటుంబాల సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# డ్రగ్స్ కు దూరంగా ఉండాలి..

## లక్ష్యం వైపు పయనించాలి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని.. లక్ష్యం వైపు పయనించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ చర్యలపైబుధవారం ఆయన, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్ డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, ఇంటర్, డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్ ఇతర ఉన్నత విద్యా సంస్థల వద్ద డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు



నిర్వహించాలని సూచించారు.
మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య అడిషనల్ ఎస్పీ చంద్రయ్య మాట్లాడారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులకు, యువతకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు చేపట్టి విజేతలకు బహుమతులు అందజేశామని తెలిపారు. యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. సమావేశంలో డీఎం హెచ్ ఓ రజిత, డీఏఓ అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఐఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారి పరీక్షను సజావుగా నిర్వహించాలి

## : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

గ్రామ పాలన అధికారి పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ లో సంబంధిత అధికారులతో ఆయన బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 27వ తేదీన ఆదివారం ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలకు జిల్లాలో 39 మంది అభ్యర్థులు హాజరవుతారని, సిరిసిల్ల లోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి నోడల్ అధికారిగా ఈ పరీక్షలు చేపడుతామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్, చేతి గడియారాలు అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షల ముగిసిన తర్వాత అభ్యర్థుల జవాబు పత్రాలను సీజ్ చేసి ఎస్కార్ట్ తో కన్వీనర్ జేఎన్టీయూ హైద్రాబాద్ కు పంపాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, ఎండీ సెస్ రామ సుబ్బారెడ్డి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా వైద్యాధికారి రజిత, గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ శారద, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ ఆర్టీసీ డిపోలో మహాలక్ష్మి సంబరాలు.- పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన సందర్భంగా మహాలక్ష్మి పథకం విజయవంతం కావడంపై రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటున్న నేపథ్యంలో ఆదిలాబాద్ బస్ స్టాండ్ లో మహాలక్ష్మి సంబరాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు.ఇందులో ఆదిలాబాద్ ఆర్టీసీ ఆర్ఎం ఎస్ భవాని ప్రసాద్,డివై ఆర్ఎం ఓ.డి శ్రీహర్ష,డిప్యూటీ ఆర్ఎం ఎం.ఎస్ రామయ్య,డిపో మేనేజర్ జి.ప్రతిమారెడ్డి,సీఐ రాజశేఖర్,ఎంఎఫ్ శ్రీకర్,ఎస్ఎం పోశెట్టి,ఏడీసీ లు పాల్గొన్నారు.ప్రతిరోజు బస్సులో ఉద్యోగాలకు వెళ్లే మహిళలు,విద్యార్థులు మరియు కూరగాయలు అమ్మే మహిళల ను సత్కరించి వారికి బహుమతులను అందజేశారు.అలాగే విద్యార్థులతో మహాలక్ష్మి పథకంపై ముగ్గుల పోటీలను నిర్వహిం చారు.అందులో చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అలాగే మహిళలు మహాలక్ష్మి పథకంపై వారి యొక్క సందేశాన్ని చాలా చక్కగా వారి మాటల్లో వివరించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం మహిళ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడడం ఆనందకర విషయమన్నారు.కార్యక్రమంలో టీఐ3 మౌళి,రిజర్వేషన్ ఇన్చార్జ్ హుస్సేన్,ఆర్టీసీ ఉద్యోగులు,ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.



# పెట్రోల్ బంక్ లు తనిఖీ

## తహసీల్దార్,ఎస్ ఐ, వ్యవసాయ అధికారి

సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణ పేట జిల్లా

జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని గుడెబల్లూర్ గ్రామంలోని టైరోడ్ లో పలు పెట్రోల్ బంకులను తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ నవీద్ మరియు వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ తనిఖీ చేశారు. ఈ తనిఖీలు భాగంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు ఖచ్చితమైన తూకంతో నాణ్యమైన పెట్రోల్ డీజిలను అందించాలని అన్నారు. పెట్రోల్ బంకుల్లో నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు జరిపితే కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# నేతల ఆర్థిక అవినీతికి చెక్ పెట్టేదెలా?

తెలుగు రాష్ట్రాల్లో అప్పులు చేసిన నేతలను తిడుతూ పోతున్న ప్రస్తుత సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు లు కూడా అప్పులనే ఆశ్రయిస్తున్నారు. అప్పులతోనే పాలన సాగిస్తున్నారు. ఆర్థిక నియంత్రణ లేకుండా పోతోంది. దుబారా ఖర్చులు విపరీతంగా ఉన్నాయి. వారి రక్షణకు విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. దీనికి తోడు జీత భత్యాలు కూడా విపరీతమే. ఎమ్మెల్యేలు, మంత్రులు ఇతరలు జీతభత్యాలు కూడా లెక్కకు మిక్కిలి ఖర్చు చేస్తున్నారు. వీటిని తగ్గించే ప్రయత్నాలు లేవు. ఇక ఓట్ల కోసం ఉచిత పథకాలను కొనసాగిస్తున్నారు. ఇవన్నీ ఆలోచిన చేసి, ఖర్చులు తగ్గించుకోవాలన్న ప్రయత్నం జరగడం లేదు. ఇద్దరు సిఎంల ధోరణి ఇలాగే ఉంది. గతంలో పనిచేసిన కెసిఆర్, జగన్‌లు కూడా ఇంతకు మించి అన్నట్లు ప్రజాధనాన్ని దుబరా చేశారు. వేలకోట్లు వెనకేసుకున్నారు. నష్టపోతే పోయేది ప్రజలే అన్న ధోరణిలో పాలన సాగించారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు విపక్షంలో ఉన్న బిఆర్ఎస్, వైకాపాల తీరు ఒక్కటిగానే ఉంది. ప్రభుత్వంలో ఉండగా అలానే ఉండేది. ఇద్దరి మనస్థత్వాలు ఒక్కటే అన్నది మెల్లగా ఇప్పుడు జనాలకు అర్థం అవుతోంది. అధికారంలో ఉండగా అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించారు. నియంతృత్వ పోకడలతో ప్రజాధనాన్ని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు పెట్టారు. నియంతల్లా పాలించారు. చరిత్రలో నియంతలను చూడకున్నా.. ఎలా ఉంటారో ఈ ఇద్దరినీ చూసిన వారికి అర్థం అయివుంటుంది. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని నయా నియంతలా వ్యవహరించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, వ్యవస్థలను భ్రష్టు పట్టించి.. ఇప్పుడు ఎదురుదాడి విమర్శలతో తప్పులను కప్పి పుచ్చుకునేందు తంటాలు పడుతున్నారు. అందుకే అధికార రుచి మరిగిన ఈ ఇద్దరూ ..మరోమారు అధికారంలో ఉండేలా పథకాల రచన చేసి రాష్ట్రాలను దోచేశారు. ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. పథకాల పేరుతో నగదును దోచి పెట్టారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాల రూపకల్పనతో నగదు బదిలీలు చేశారు. అభివృద్ధి పేరుతో అప్పులు చేసి సంపద సృష్టించామని గొప్పలు చెప్పారు. ప్యాలెస్‌లు కట్టుకున్నారు. సిఎం క్యాంప్ కార్యాలయం, సచివాలయం పేరుతో కెసిఆర్ దుబారాకు తెరలేపారు. కాళేశ్వరంతో రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ఇక జగన్ విశాఖలో రాజప్రాసాదాలు నిర్మించు కున్నారు. ఎల్లప్పుడూ తమదే అధికారం అని విర్రవీగారు. పేదవాడికి ఓ చిన్న ఇల్లుకు నానా తంటాలు పడ్డా, తమకు మాత్రం రాజప్రసాదాలు కావాలని భావించారు. ఇంతగా డబ్బును వినియోగించి, ప్రజల చెమటను విలాసాలకు ఉపయోగించేశారు. కరిమింగిన వెలగపండులా ఇప్పుడు పరిస్థితి అంతా డొల్లగా మారింది. ఇద్దరూ అధికారం కోల్పోయాక కానీ అసలు విషయం ప్రజలకు కూడా తెలియలేదు. ఎంతగా అంటే రాష్ట్రం కోలుకోలని విధంగా అప్పులు చేశారు. ఈ అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టిన రేవంత్, చంద్రబాబులు ఉచిత పథకాలను కొనసాగిస్తూనే ఉన్నారు. వ్యక్తిగత దుబారాను తగ్గించు కోవడం లేదు. హెలికప్టర్లు, ప్రత్యేక విమానాల్లో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఇక అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీసిన బిఆర్ఎస్, వైకాపా నేతలు..మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిందన్న సామెతలా..చేసిన తప్పులన్నీ చేసి, ఇప్పుడేమో నానాయాగీ చేస్తున్నారు. ఎపిలో అక్రమాలు, అహింస రాజ్యమేలు తున్నాయని జగన్ గగ్గోలు పెడుతున్నారు. పోలీస్ అధికారులపై జులుం ప్రదర్శించడం కూడా జరిగి పోయాయి. పరామర్శల పేరుతో నానా హంగామా సృష్టించారు.తనకు విపక్ష హోదా ఇవ్వడానికి భయపడుతున్నారని కూడా విమర్వలు చేస్తున్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా హుందాతనం ప్రదర్శించడంలో కెసిఆర్ ఆయన పరివారం, ఇటు జగన్ ఆయన పరివారం విఫలం అయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికార మార్పిడి జరిగిన తర్వాత అప్పట్లో పరిస్థితులు ఎలా ఉండేవో ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలకు అర్థం అవుతోంది. ఐఎఎస్, ఐపీఎస్ అధికారులు ఇంతగా ఎందుకు దిగజారిపోయారా అని అనుమానం కలుగుతోంది. ఎపిలో జగన్ అధికారంలో ఉండగా ఒక రకమైన భయానక వాతావరణం ఉండింది. బయటకు విమర్శలు చేస్తే....యూ ట్యూబర్లపైనా కేసులు పెట్టి వేధించిన ఘటనలు చూశాం. ప్రజలంతా భయం గుప్పిట్లో బతికారు. జగన్‌తో పాటు ఆయన కోటరీలో ఉన్న వారి వల్ల అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూసింది. తెలంగాణలో కూడా అధికార వ్యవస్థ భ్రష్టుపట్టి పోయింది. ఫోన్ ట్యాపింగ్‌తో ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేశారు. అధికార దుర్వినియోగం విపరీతంగా సాగింది. ప్రగతి భవన్ పేరిట ప్యాలెస్‌ను పోలిన భవనాన్ని నిర్మింపజేసి అందులో నుంచి కాలు బయటపెట్టకుండా కనుసైగలతో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. అయినా ఆయనతో పాటు కొడుకు, అల్లుడి తీరులో మార్పు కనిపించడం లేదు. పాశ్చాత్తాపం కానరావడం లేదు. బటన్లను నొక్కడం వల్ల మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ నమ్మి అడ్డగోలు పనులు చేశారు. అందుకే జగన్‌ను జనం కసిగా ఓడించినా.. కారణాలు తెలుసుకోలేక పోతున్నారు. ఆత్మవిమర్శల చేసుకోవడం లేదు. రోడ్డెక్కి నానా హంగామా చేయాలని చూస్తున్నారు. అందుకే ప్రజలతో పాటు, అణచివేతకు గురైన నేతలు తమకు ఎదురైన అనుభవాలను గుర్తుచేసుకుంటూ పగ తీర్చుకోవాలని రగిలిపోతున్నారు. సొంత చెల్లెళ్లు వైఎస్ షర్మిల, డాక్టర్ సునీతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పడం లేదు. చేసిన తప్పులను పక్కన పెట్టిన బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావు, కవితలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పార పట్టే పనిలో పడ్డారు. గత ఐదేళ్ల పాలనా అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కెసిఆర్, జగన్‌లు తమ విధానాలు మార్చుకోవాలి. పాశ్చాత్తాపం ప్రకటించాలి. పాలకుల అవినీతిపై ఖచ్చితంగా విచారణ జరగాలి. శిక్షలు పడాలి. అందుకు ఇప్పుడున్న వ్యవస్థలో సాధ్యం కాదు. లోక్‌పాల్ వంటి వ్యవస్థను ఏర్పాటు చేస్తేనే పాలకుల అవినీతిని అరికట్టగలం. అక్కడే సమగ్ర విచారణ జరగగలదు. ఈ విషయంలో ప్రజలంతా లోక్‌పాల్ కోసం ఉద్యమించాలి. రాజకీయ అవినీతిపై ప్రజలే యుద్ధం చేయాలి.

# కవిత్వాన్ని ఆయుధంగా మలచిన ప్రజా కవి గుర్రం జాషువా

**"రాజు చనిపోతే**
**తార రాలుతుంది**
**కవి చనిపోతే తార నింగిని చేరుతుంది**
**రాజు విగ్రహమే**
**ఆదర్శ మవుతాడు**
**కవి ప్రజల నాలుక మీద జీవిస్తాడు"**
**"వడగాల్పు నా జీవిత మయితే**
**వెన్నెల నా కవిత్వం "అన్న నవయుగ చక్ర వర్తి గుర్రం జాషువా**



ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన కవి గుఱ్ఱం జాషువా సెప్టెంబర్ 28, 1895 న జన్మించారు సమకాలీన కవిత్వ ఒరవడియైన భావ కవిత్వ రీతి నుండి పక్కకు జరిగి, సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేశాడు కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని మూఢాచారాలపై తిరగబడ్డాడు ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడు.గుఱ్ఱం జాషువా తల్లి దండ్రులు గుర్రం వీరయ్య, లింగమ్మ ఆంధ్ర ప్రదేశ్ లోని పల్నాడు జిల్లా వినుకొండ మండలం చాట్రగడ్డపాడులో జన్మించారు. తల్లిదండ్రులు వేరువేరు కులాలకు చెందిన వారు. తండ్రి యాదవులు, తల్లి మాదిగ ఒక్క మూఢాచారాలతో నిండిన సమాజంలో అవమానాలు, ఛీత్కారాలు ఎదుర్కోడానికి. బాల్యం వినుకొండ గ్రామంలో సాగింది. చదువుకోడానికి బడిలో చేరిన తరువాత జాషువాకు కష్టాలు మొదలయ్యాయి. ఉపాధ్యాయులు, తోటి పిల్లల నుండి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాడు.అయితే జాషువా ఊరుకొనేవాడు కాదు, తిరగబడేవాడు. అగ్రవర్ణాల పిల్లలు కులం పేరుతో హేళన చేస్తే, తిరగబడి వాళ్ళను కొట్టాడు. 1910లో మేరీని పెళ్ళి చేసుకున్నాడు. మిషనరీ పాఠశాలలో నెలకు మూడు రూపాయల జీతంపై ఉద్యోగం చేసేవాడు. ఆ ఉద్యోగం పోవడంతో రాజమండ్రి వెళ్ళి 1915-16 లలో అక్కడ సినిమా అనువాదకుడి గా పనిచేసాడు. టాకీ సినిమాలు లేని ఆ రోజుల్లో తెరపై జరుగుతున్న కథకు అనుగుణంగా నేపథ్యంలో కథను, సంభాషణలను చదువుతూ పోవడమే ఈ పని. తరువాత గుంటూరులోని లూథరన్ చర్చి నడుపుతున్న ఉపాధ్యాయ శిక్షణాలయంలో ఉపాధ్యాయుడిగా 10 సంవత్సరాల పాటు పనిచేసాడు. తరువాత 1928 నుండి 1942 వరకు గుంటూరు లోనే ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా పనిచేసాడు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధ ప్రచారకుడిగా కూడా పనిచేసాడు. 1957-59 మధ్య కాలంలో మద్రాసు రేడియో కేంద్రంలో కార్యక్రమ నిర్మాతగా పనిచేసాడు.

ఒకసారి వినుకొండలో జరిగిన ఒక అవధాన సభలో ఆయన పద్యాలు చదివాడు. తక్కువ కులం వాడిని సభలోకి ఎందుకు రానిచ్చారంటూ కొందరు ఆయనను అవమానించారు.అంటరాని వాడని హిందువులు ఈసడిస్తే, క్రైస్తవుడై ఉండి, హిందూ మత సంబంధ రచనలు చేస్తున్నాడని క్రైస్తవ మతాధిపతులు ఆయన్ను నిరసించారు. ఆయన కుటుంబాన్ని క్రైస్తవ సమాజం నుండి బహిష్కరించారు. క్రమంగా ఆయన నాస్తికత్వం వైపు జరిగాడు.జీవనం కోసం ఎన్నో రకాల ఉద్యోగాలు చేసిన జాషువాకు 1964లో

సమయజ్యోతి ప్రత్యేకం తెలుగు దినపత్రిక

ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలిలో సభ్యత్వం లభించింది. 1971 జూలై 24న గుర్రం జాషువా మరణించాడు.చిన్నతనం నుండి జాషువాలో సృజనాత్మక శక్తి ఉండేది. బొమ్మలు గీయడం, పాటలు పాడడం చేసేవాడు. బాల్య స్నేహితుడు, తరువాతి కాలంలో రచయిత అయిన పిచ్చయ్య శాస్త్రి సహచర్యంలో ఆయనకు కవిత్వంపై ఆసక్తి కలిగింది. హనుమచ్ఛాస్త్రి వద్ద మేఘసందేశం, రఘువంశం, కుమార సంభవం నేర్చుకున్నాడు. జాషువా 39గ్రంథాలు, మరెన్నో కవితా ఖండికలు రాసాడు.

గబ్బిలం ఆయన రచనల్లో ఉత్తమం అయింది కాళిదాసు మేఘసందేశం తరహాలో సాగుతుంది. అయితే ఇందులో సందేశాన్ని పంపేది యక్షుడు కాదు. ఒక అంటరాని కులానికి చెందిన కథానాయకుడు తన గోడును కాశీ విశ్వనాథునికి చేరవేయమని గబ్బిలంతో సందేశం పంపడమే దీని కథాంశం. ఎందుకంటే గుడిలోకి దళితునకు ప్రవేశం లేదు కాని గబ్బిలానికి అడ్డు లేదు. కథానాయకుడి వేదనను వర్ణించిన తీరు హృదయాలను కలచివేస్తుంది.1932లో వచ్చిన ఫిరదౌసి మరొక ప్రధాన రచన. పర్షియన్ చక్రవర్తి ఘజనీ మొహమ్మద్ ఆస్థానంలో ఉన్న కవి ఫిరదౌసి. అతనికి రాజుగారు మాటకొక బంగారు నాణెం ఇస్తానని చెప్పగా ఆ కవి పది సంవత్సరాలు శ్రమించి మహాకావ్యాన్ని వ్రాశాడు. చివరకు అసూయాపరుల మాటలు విని రాజు తన మాట తప్పాడు. ఆవేదనతో ఆత్మహత్య చేసుకొన్న ఆ కవి హృదయాన్ని జాషువా అద్భుతంగా వర్ణించాడు.

1948 లో రాసిన బాపూజీ - మహాత్మా గాంధీ మరణ వార్త విని ఆవేదనతో జాషువా సృష్టించిన స్మృత్యంజలి వర్ణనాతీతం

వీరి రచనలు - రుక్మిణీ కళ్యాణం- చిదానంద ప్రభాతం, కుశలవోపాఖ్యానంకోకిల- ధ్రువ విజయం, కృష్ణనాడి, సంసార సాగరంశివాజీ ప్రబంధం, వీరాబాయి, కృష్ణదేవరాయలు, వేమన యోగీంద్రుడు, భారతమాత భారత వీరుడు, సూర్యోదయం, చంద్రోదయం, గిజిగాడు 1రణచ్యుతి, ఆంధ్రుడను, తుమ్మెద పెళ్ళికొడుకు సఖి, బుద్ధుడు, తెలుగు తల్లి, శిశువు, బాష్ప సందేశము - దీర్ఘ నిశ్వాసము, ప్రబోధము, శిల్పి, హెచ్చరిక, సాలీడు, మాతృప్రేమ భీష్ముడు, యుగంధర మంత్రి, సమదృష్టి, నేల బాలుడు, నెమలి నెలత, లోక బాంధవుడు, అనసూయ, శల్య సారథ్యము, సందేహ డోల స్వప్న కథ, అనాథ, ఫిరదౌసి, ముంతాజ్ మహల్, సింధూరము, బుద్ధ మహిమ, క్రీస్తు, గుంటూరు సీమ, వివేకానంద, చీట్లపేక, జేబున్నీసా, పశ్చాత్తాపం. అయోమయము, అఖండ గౌతమి, ఆశ్వాసము, మేఘుడు, శ్మశానవాటిక,ఆంధ్ర భోజుడుగబ్బిలముకాందిశీకుడు తెరచాటుజి చిన్న నాయకుడు, బాపూజీ, నేతాజీ స్వయంవరం కొత్తలోకం క్రీస్తు చరిత్రరాష్ట్ర పూజ, ముసాఫిరులు నాగార్జునసాగరం, నా కథ గుర్రం జాషువా రచనలు చదువుదాం ప్రతీ రచయిత వారిని స్ఫూర్తిగా తీసుకుని రచనలు చేయాలి

**కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా**
**తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు**
**9848445134**

**జూలై 24 న నవ యుగ చక్రవర్తి గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా**

# కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూలై 23.**

వర్షాకాలంలో ఎక్కువగా వ్యాపించే కాలానుగుణ వ్యాధులపై వైద్యులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. బుధవారం పట్టణంలోని బంగల్ పేట్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాల కారణంగా రోగుల సంఖ్య పెరిగే అవకాశముందని, అలాంటి పరిస్థితుల్లో వైద్యులు, సిబ్బంది సమయానికి విధులకు హాజరై, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు.ఆసుపత్రి పర్యటన సందర్భంగా రోగుల నమోదు, రోగనిర్ధారణ పరీక్షలు, మందుల పంపిణీ వంటి అంశాలపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించి, వాటిని సమగ్రంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మందుల గదిని పరిశీలించి, అందుబాటులో ఉన్న ఔషధాల వివరాలు, గడువు తేదీలను తెలుసుకున్నారు. టీకాల గదిని తనిఖీ చేసారు.పారిశుద్ధ్యం విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య స్థితి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రైవేట్ హాస్పిటళ్లలు ధీటుగా అన్ని రకాల వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వారికి భరోసా ఇచ్చారు.ఈ తనిఖీలో జిల్లా వైద్యాధికారి డా. రాజేందర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నకిలీ పత్రాలు సృష్టించిన వారిలో ఒకరి అరెస్టు,ఇద్దరు పరారి.

## - మావల సీఐ కే.స్వామి

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గారి ఆదేశాల మేరకు చట్ట వ్యతిరేక పనులకు పాల్పడుతున్న భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని మావల పిఎస్ సీఐ కే స్వామి తెలిపారు.ఆదిలాబాద్ లోని స్థానిక కేఆర్కే కాలనీ కి చెందిన సలీమా బేగం,భర్త ఎం.ఏ. అజీజ్ ప్లాటుకు సంబంధించి నకిలీ పత్రాలు సృష్టించి మోసం చేసిన కేసులో ఏ3)ఆదేడు రవి,నివాసం తాటిగూడ ని రిమాండ్ కు తరలించినట్లు,మరో ఇద్దరు మహిళలు పరారీలో ఉన్నట్లు మావల పీఎస్ సీఐ కె.స్వామి బుధవారం తెలియజేశారు.కాలనీలోని సర్వే నెంబరు 68 లో గల ప్లాటు నంబరు 318 కి నకిలీ పత్రాలను సృష్టించిన ముగ్గురిపై బాధితురాలి కుమారుడు ఎం.ఏ. వసీం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.కేసులో మరో ఇద్దరు నిందితులు తాటి గూడ కు చెందిన ఏ1)మోర విజయలక్ష్మీ,భర్త కిష్టన్న.ఏ2)జంజిరాల వరలక్ష్మి,భర్త శ్రీ రామ్ పరారీలో ఉన్నారని తెలియజేశారు.



# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎనలేని కృషి

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి- ఆర్మూర్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో సంబురాలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషిని కొనసాగిస్తోందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సదుపాయాన్ని 200 కోట్ల మంది వినియోగించుకున్న సందర్భంగా బుధవారం నిజామాబాద్ ఆర్టీసీ రీజియన్ పరిధిలోని ఆర్మూర్ ప్రయాణ ప్రాంగణంలో ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తెస్తూ, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ వసతిని కల్పించిందని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో గడిచిన సుమారు 20 నెలల కాలంలోనే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారని వివరించారు. తద్వారా ప్రయాణ ఛార్జీల రూపంలో రూ. 6680 కోట్లు మహిళలకు ఆదా అయ్యాయని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 5.54కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయడం వల్ల రూ. 230 కోట్లు ఆదా చేసుకున్నారని తెలిపారు. ఉచిత ప్రయాణ వసతి వల్ల మహిళలు తమ అవసరాల నిమిత్తం విరివిగా ప్రయాణ సదుపాయాన్ని వినియోగిస్తున్నారని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు ప్రయాణ వసతి పొందుతున్నారని, భవిష్యత్తులో పురుషులను అధిగమించే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయ పడ్డారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళల సంఖ్య గణనీయంగా పెరగడంతో ఒక్క నిజామాబాద్ రీజియన్ పరిధిలోనే కొత్తగా 141 బస్సులను కొనుగోలు చేశారని కలెక్టర్ తెలిపారు. ఉచిత ప్రయాణ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని



సూచించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థ ద్వారా ఆయా పాఠశాలల విద్యార్థినులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన బాలికలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. పలువురు మహిళా ప్రయాణికులను, ఆర్టీసీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జ్యోత్స్న, ఆర్మూర్ డిపో మేనేజర్ రవి కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా, ప్రయాణికులు పాల్గొన్నారు.

# ఇమ్యూనిజేషన్ టీకాలు వేయడానికి 3 కిలోమీటర్ల గుట్ట పైకి నడిచి వెళ్లి టీకాలు వేసిన ఆరోగ్య సిబ్బంది

**సమయజ్యోతి న్యూస్ జూలై 23 బజార్ హత్నూర్**



బజార్ హత్నూర్ మండలం లోని గిరిజన గ్రామాలకు సరైన అయిన రహదారి లేని కారణంగా ప్రభుత్వ ఉద్యోగులకు గిరిజన గ్రామాలకు వెళ్లాలంటే నరక యాతనగా ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రతి నిత్యం రాకపోకలు సాగించే గిరిజనుల బాధలు వర్ణనాథితం ఉంటుందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చిన్మయి తండా గ్రామంలో ప్రతి నెల వేసే ఇమ్యూనజేషన్ టీకాలు వేయడానికి గుట్ట పైకి మూడు కిలోమీటర్ల రాళ్లు దాటుకుంటూ వెళ్లి టీకాలు వేసిన ఎం ఎల్ హెచ్ పి దివ్యవాణీ ఎ ఎన్ ఎం విజయ ఆశ కార్య కర్త పంచశీల పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల వర్క్ షాప్ నిర్వహించిన బీ జే పి నాయకులు

**సమయజ్యోతి న్యూస్ జూలై 23 బజార్ హత్నూర్**

నేరడిగోండ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల వర్క్ షాప్ నిర్వహించబడింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అత్యధిక ఎంపీటీసీలు స్థానాలు మరియు జెడ్పిటిసి స్థానం బిజెపి కైవసం చేసుకుంటుందని చెప్పడం జరిగింది , కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను విరివిగా ప్రచారం చేయ్యాలి అని, అందరూ కలిసి కట్టుగా ఉండి పార్టీ ని విజయ తీరాలకు చేర్చాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు గడ్డం భీం రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు గట్టు నారాయణ, కిషన్ మోర్చ మండల అధ్యక్షులు వేంకటేష్, మాజీ ఎంపిటిసిలు కృష్ణ, దృవ రాజు, మాజీ సర్పంచ్ కోట్నక్ కోటేష్, పరుశురాం జాదవ్ సీనీయర్ నాయకులు అడెపు నరేంద్ర, మహేందర్ రెడ్డి, సురేష్,డోకుర్ బోజన్న,రమణ, భీం రావ్, వినోద్, స్వామి, సాయి, రంజీత్, సంతోష్, రాజేశ్వర్, ఉత్తమ్ సింగ్ , కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేయాలి

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**



జిల్లాలోని ఆయా ప్రాంతాలలో కొనసాగుతున్న స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీలు చేయాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తూ, చట్టాన్ని ఉల్లంఘించే సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం పై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ అన్ని ప్రమాణాలు పాటిస్తూ అర్హతలు ఉన్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యూవల్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ స్కానింగ్ కేంద్రంలో అయినా గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేసిన తర్వాత పుట్టబోయే శిశువు ఆడ లేదా మగా అని లింగ నిర్ధారణ చేస్తే, పీసీపీఎన్డీటీ చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాంటి సెంటర్ల అనుమతులు రద్దు చేయాలని, అవసరమైతే సీజ్ చేయాలని స్పష్టం చేశారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలను ప్రోత్సహించిన వారికి, అందుకు సహకరించిన వారికి కూడా చట్ట ప్రకారం జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడుతుందని అన్నారు.

కాగా, ప్రతి స్కానింగ్ సెంటర్ లో నిర్ణీత రుసుము ను మాత్రమే వసూలు చేయాలని, చార్జెస్ గురించి తెలియజేసేలా పట్టికను ప్రతి సెంటర్లో విధిగా ప్రదర్శించాలని అన్నారు. జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలన్నీ రికార్డులను, రిపోర్టులను క్రమం తప్పకుండా నమోదు చేయాలని, అలా చేయని వారికి రిజిస్ట్రేషన్, రెన్యూవల్స్ చేయకూడదని స్పష్టం చేశారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యల నివారణ కోసం ఉద్దేశించిన చట్టాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన సదస్సులను నిర్వహిస్తూ, ప్రజలను చైతన్యపర్చాలని సూచించారు. ఆడపిల్ల ప్రాధాన్యతపై, బేటీ బచావో బేటి పడావో పై, పాఠశాలల్లో, కళాశాలల్లో, గ్రామ, మండల స్థాయి సమాఖ్య సమావేశాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగే అమ్మ ఒడి కార్యక్రమాల్లో, నెలవారి సమావేశాల్లో, ఆశాలు గృహ సందర్శనలో, ఐకెపి, మెప్మా, డీఆర్డీఏ సమావేశాలలో వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, ఐఎంఏ ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస్, లీగల్ సెల్ ప్రతినిధి జి.రవిప్రసాద్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గోదావరి తీరంలో పోలీసుల నిరంతర గస్తీ.. ఆత్మహత్యల నియంత్రణ

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూలై 23.**

బాసర గోదావరి నది ఒడ్డున అప్రమత్తంగా గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు విశిష్టంగా కృషి చేస్తున్నారు. ఆత్మహత్యకు యత్నించిన అనేకమందిని పోలీసులు సకాలంలో గుర్తించి, చాకచక్యంగా స్పందించి వారి ప్రాణాలను రక్షిస్తున్నారు. ఆత్మహత్య అంచుల నుంచి వారిని వెనక్కి లాగి, భద్రతతో కుటుంబ సభ్యులకు అప్పగిస్తూ మానవతా విలువల ప్రతీకగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా బాసర ఎస్ఐ పి. శ్రీనివాస్ నేతృత్వంలో ఏర్పాటైన ప్రత్యేక నిఘా బృందాలు నది పరిసరాల్లో నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నాయి. దీనివల్ల ఇప్పటి వరకు ఈ సంవత్సరంలో మొత్తం 51 మందిని ప్రాణాపాయ స్థితి నుంచి రక్షించగలిగారు.కేవలం గత 20 రోజుల కాలంలోనే 18 మంది వ్యక్తులను ఆత్మహత్య యత్నం నుంచి అప్రమత్తంగా స్పందించి, రక్షించిన బాసర పోలీసుల తక్షణ చర్యలు ప్రాణదాతలుగా నిలుస్తున్నాయి.



# మెనూ పక్కాగా అమలు కావాల్సిందే


## :కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## ప్రభుత్వ పాఠశాలలు, పీ.హెచ్ సీ, ఎరువుల గోడౌన్ తనిఖీ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో కామన్ డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా డైట్ ప్లాన్ ను అనుసరిస్తూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ లో ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ స్కూళ్లను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. డైట్ మెనూ ప్రకారం ఆహార పదార్థాలు లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఈ విషయమై ప్రశ్నించారు. ప్రతీ రోజు డైట్ ప్లాన్ ప్రకారం పిల్లలకు భోజనం అందించేలా చూడాలని, పూర్తి స్థాయిలో మెనూ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని హెచ్.ఎంలు సమ్మిరెడ్డి, నిజాముద్దీన్ లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న అదనపు తరగతి గదులను పరిశీలించి, పెండింగ్ లో ఉన్న తుది దశ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండాలని, నాణ్యమైన విద్యా బోధన జరగాలన్నారు.

అనంతరం కలెక్టర్ ఏర్గట్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది హాజరును పరిశీలించారు. పీ.హెచ్.సీ నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సగటున ఎంతమంది రోగులు సందర్శిస్తారు, సరిపడా ఔషధాలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. ఇమ్యూనైజేషన్, రక్త పరీక్షలు, టీ.బీ ముక్త్ భారత్ తదితర కార్యక్రమాల అమలు తీరు, పీ హెచ్ సీ పరిధిలో వైద్య శిబిరాల నిర్వహణ వివరాలు పరిశీలించారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి స్వచ్ఛంద సంస్థలు, దాతల తోడ్పాటుతో పోషణ్ కిట్లు అందించేలా చొరవ చూపాలని అన్నారు. స్థానికంగా అందుబాటులో ఉంటూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హితవు పలికారు. గర్భిణీ మహిళలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన వారికి తగు చికిత్సలు చేయాలని సూచించారు.



వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

కాగా, ఏర్గట్ల సొసైటీ ఎరువుల గిడ్డంగిని సందర్శించిన కలెక్టర్, ఎరువుల స్టాక్ ను పరిశీలించారు. ఇప్పటివరకు ఈ వానాకాలం సీజన్ పంటలకు సంబంధించి రైతులకు పంపిణీ చేసిన ఎరువుల నిల్వల రికార్డులను తనిఖీ చేశారు. జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, సజావుగా ఎరువులు పంపిణీ అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏర్గట్ల మండల ప్రత్యేక అధికారి శివరామకృష్ణ, స్థానిక అధికారులు ఉన్నారు.

# 25న నిజామాబాద్ లో ఉద్యోగం మేళా

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 25న ఉద్యోగ మేళా, జిల్లా ఉపాధి కార్యాలయం, శివాజీ నగర్, నిజామాబాదులో ఉదయం 10.30 గం'ల నుండి మధ్యాహ్నం వరకు నిర్వహిస్తున్నట్లుగా, దీన్ని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి బి. పి మధుసూదన్ రావు బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంగా భారత్ ఫైనాన్సియల్ ఇంక్లూషన్ లిమిటెడ్, పే టీమ్, ఎల్ ఎన్ ఆర్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల్లో భారత్ మనీ ఆఫీసర్/ ఫీల్డ్ అసిస్టెంట్, బ్రాంచ్ మేనేజర్, బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు టెన్త్ ఇంటర్ ఏదైనా డిగ్రీ విద్యార్హత ఉండాలి. ఇతర వివరాలకు 9948748428, 9959456793, ఫోన్ ద్వారా సంప్రదించగలరు.

# అమ్మవారి ఫలహారం బండ్ల ఊరేగింపులో ఎమ్మెల్యే జిఎంఆర్

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

ఆషాడ మాసం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఆయా కుల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి ఫలహారం బండ్ల ఊరేగింపు కార్యక్రమాలలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కార్యక్రమ నిర్వాహకులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అన్నారు ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్ ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు



# ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి



మందమర్రి అందుగులపేట సాయిమిత్ర గార్డెన్స్‌లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో ముఖ్య అతిథిగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య అధికారులు పాల్గొన్నారు మంత్రి ని బోనాలు, బతుకమ్మలతో స్వాగతించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక వెంకట్ స్వామి చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మహిళల కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగు పర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న సంక్షేమ చర్యలపై మంత్రి వివేక్ వెంకట్ స్వామి మాట్లాడుతూ మహిళల జీవితాలలో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని, మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ సంబరాల వేదికగా నిలిచిందని అన్నారు. మహిళ సంఘాలకు 17.21 కోట్ల రూపాయల ను వడ్డీ లేని రుణాల చెక్కును పంపిణీ చేయడం జరిగిందని, అదేవిధంగా కళ్యాణ లక్ష్మి, షాది మూభరక్ చెక్కులను లబ్ధిదారులకు అందించామని తెలంగాణలో ప్రజలు అభివృద్ధి చెందేందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో గిగ్ వర్కర్స్ కు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. సింగరేణి సంస్థలో పని చేసే ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ఉద్యోగులకు మినిమం వేజెస్ పెంచేలా సింగరేణి సిఎండి తో చర్చిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి చూపెడుతుందని అన్నారు. వడ్డీ లేని రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా, మహిళలకు ఫ్రీ బస్, గ్యాస్ సబ్సిడీ, కొత్త రేషన్ కార్డులు, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల ఉచిత వైద్యం అందిస్తుందని అదేగాక మహిళ సమైక్య సంఘాలకు మహిళా శక్తి పథకం కింద మందమర్రి లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

ఫీజు రియంబర్మెంట్స్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం పిడిఎస్ యుఆర్మూర్ ఏరియా అధ్యక్షుడు డి. నిఖిల్ ఆధ్వర్యంలో బాల్కొండ మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ పాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 18 నెలలైనా విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలమైందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించలేదని అన్నారు. కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి. ప్రతి విద్యార్థికి ఉచిత బస్ పాస్ ఇవ్వాలి. సంక్షేమ వసతి గృహాల్లో కాస్మోటిక్ చార్జీలు పెంచి, బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్మూర్ ఏరియా కార్యదర్శి సిద్దు, నాయకులు ఆనంద్ చరణ్ బాను పాల్గొన్నారు.




# భారీ వర్షాల హెచ్చరిక..

## ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ డా. జి.జానకి షర్మిల

సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, జూలై 23.



భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ఉత్తర జిల్లాల్లో వాతావరణ శాఖ విడుదల చేసిన హెచ్చరికలను పరిగణనలోకి తీసుకొని, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్ అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది తక్షణమే అప్రమత్తంగా ఉండాలని, ప్రాధమికంగా వర్ష ప్రభావిత ప్రాంతాల్లో సామాజిక భద్రతను కాపాడేందుకు, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ప్రజల రక్షణకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు, నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టాలని, అవసరమైతే చెరువులు, వాగులు, వంతెనల వద్ద ఎరుపు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షం వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయడం, ఆపదలో ఉన్నవారిని వెంటనే గుర్తించి సహాయ చర్యలు చేపట్టడం, రహదారులపై ట్రాఫిక్ నియంత్రణ, మరియు వాహనదారులకు సూచనలు ఇవ్వడం వంటి బాధ్యతలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. అంతేగాక, అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ఫిర్యాదులను స్వీకరించేందుకు అధికారులు,సిబ్బంది 24/7 అందుబాటులో ఉండాలన్నారు. వర్షాలు పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని పోలీస్ విభాగాల మధ్య సమన్వయం పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ స్పష్టం చేశారు. వ్యవసాయ పనులోకి వెళ్ళే రైతులు గానీ, ఇతరులు గానీ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అవసరమైన పనులు ఉంటే మాత్రమే ప్రజలు బయటికి వెళ్ళాలి, అని సూచించారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు :కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హెచ్చరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజిపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను పరిశీలించి, వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంత మంది వైద్య సేవల కోసం వస్తున్నారని, ఎంత మందికి డయాగ్నోస్టిక్ సేవలు అందిస్తున్నారనే వివరాలను ఆరా తీశారు. వైద్య పరీక్షల కోసం ఎన్ని శాంపిల్స్ ను టీ హబ్ కు పంపిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు అంకితభావంతో వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సిబ్బంది అందరూ ఖచ్చితంగా ఆరోగ్య కేంద్రంలోనే అందుబాటులో ఉండి, పేషెంట్లకు వైద్య సేవలు అందించాలని సూచించారు. యూరియా అందుబాటులో ఉంచాలిహన్మాజీపేట గ్రామంలోని మహర్షి ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న ఎరువులు, పురుగు మందులు, విత్తనాల వివరాలను ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం యూరియా అందుబాటులో ఉంచేలా చూడాలని, స్టాక్ అయిపోయిన వెంటనే తెప్పించాలని సూచించారు.



# ఏఐఎస్ఎఫ్ విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్


విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూముస్తాబాద్ మండల కేంద్రంలో బుధవారం ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మెతికే అజయ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ పాటించారు. 8000 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు చెల్లించాలి. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు నియంత్రించాలి. కాస్మెటిక్ చార్జీలు పెంచి బకాయిలు చెల్లించాలి. ప్రతి విద్యార్థికి ఉచిత బస్సు పాసులు అందజేయాలి. పాఠశాలల్లో బోధనేతర సిబ్బందిని నియమించాలి. కార్యక్రమంలో వోల్లెపు అభిలాష్, ఇసుకణపేట అజయ్, మందడి సంజయ్, డబ్బెడ శివ, పులి వినయ్ పాల్గొన్నారు.




# వన మహోత్సవాన్ని వేగవంతంగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్

సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, జూలై 23.

పచ్చదనం పెంపే లక్ష్యంగా జిల్లాలో వన మహోత్సవ కార్యక్రమాన్ని వేగవంతంగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వనమహోత్సవం లో భాగంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో విరివిగా మొక్కలు నాటాలని ఆదేశించారు. జిల్లాలో ఈ సంవత్సరం 69 లక్షలు 55వేల మొక్కలు నాటేలా ప్రణాళికలను రూపొందించడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు ఆయా శాఖల ఆధ్వర్యంలో 44 శాతం మొక్కలు నాటడం జరిగింది అని తెలిపారు. శాఖల వారిగా నాటిన మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, రాబోయే 15 రోజులలోపు మొక్కలు నాటే ప్రక్రియను పూర్తిచేయాలని, ప్రతి మొక్కను జియోట్యాగ్ చేయాలని స్పష్టం చేశారు. హార్టికల్చర్ మొక్కల నాటుదలకు వ్యవసాయ శాఖ సహకారం తీసుకోవాలని ఎంపీడీఓలకు సూచించారు. మొక్కలు నాటిన వెంటనే సంబంధిత వివరాలు అటవీ శాఖ అధికారులకు పంపించాలని అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై సమీక్షించిన కలెక్టర్, వెంటనే నిర్మాణాలను పూర్తి చేయాలని, మార్కౌట్ పూర్తి చేసిన ఇండ్లకు గ్రౌండింగ్ పనులు తక్షణమే ప్రారంభించాలన్నారు. మేస్త్రీల కొరత ఉండకుండా తగిన సన్నాహాలు చేసుకోవాలని సూచించారు. ఇసుక కొరత రాకుండా తహసీల్దార్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి సంబంధించి లబ్ధిదారుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిఎఫ్ఓ నాగిని భాను, ఆర్డీవోలు రత్నకల్యాణి, కోమల్ రెడ్డి, డీఈఓ పీ. రామారావు, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్ ఆర్. సుదర్శన్ సహా పలువురు జిల్లా, మండల స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.



# జాబ్ మేలను యువకులు సద్వినియోగం చేసుకోవాలని :సామ రూపేష్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ అదిలాబాద్

ఉట్నూర్ లోని పేర్కగూడ జే సి ఎన్ ఫంక్షన్ హాల్ లో ఈ నెల 25న టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ తలపెట్టిన జాబ్ మేళా కరపత్రాలను యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బేల మండల కేంద్రంలో కరపత్రాలను విడుదల చేశారు. యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి మాట్లాడుతూ జాబ్ మేలలో 50 కి పైగా కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ బేల మండల అధ్యక్షుడు గోడే అవినాష్,ధర్నే విజయ్,ఠాక్రే గంభీర్,మేకల జితేందర్,విపిన్ టాక్రే,నాయన్,ప్రవీణ్ రెడ్డి,హిరామన్ తది తరులు ఉన్నారు.



# పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

వీరశైవ లింగాయత్ సమాజం పటాన్చెరు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విశ్వశాంతి కై పటాన్చెరు నుండి బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయం వరకు నిర్వహించే 18వ మహా పాదయాత్ర పోస్టర్ ను బుధవారం సాయంత్రం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు విశ్వశాంతికై 18 సంవత్సరాలగా పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు ఇదే స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు



# ఉపరాష్ట్రపతి రాజీనామాపై తొలగని ఉత్కంఠ

**ఆ రోజు రాత్రి ధన్‌ఖడ్ రాష్ట్రపతిని కలిశారా**

**జాతీయ మీడియాలో ఆశ్చర కథనాలు**

**తదుపరి ఉప రాష్ట్రపతి ఎన్నికపై ఇసి దృష్టి**

న్యూఢిల్లీ,జూలై23(సమయజ్యోతి):

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై అనుమానాలను వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఆయన రాజీనామా వెనక లోతైన కారణం ఉంటుందని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. అధికార బిజెపి మాత్రం ఎలాంటి వ్‌ఆయఖ్యలు చేయడం లేదు. అలాగే ధన్‌ఖడ్ కూడా తన రాజీనామాపై ఎలాంటి ప్రకటనా చేయలేదు. మొత్తానికి ఈ సస్పెన్స్ ఇప్పట్లో తెరపడేలా లేదు. ఇదిలావుంటే అనూహ్యంగా ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ తన రాజీనామాకు ముందు ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి కార్యాలయానికి వెల్లినట్లు సమాచారం. సోమవారం రాత్రి ఆయన రాష్ట్రపతి భవన్‌ను సందర్శించినట్లు తెలుస్తోంది. సోమవారం రాత్రి 9 గంటలకు ధన్‌ఖడ్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ- అయ్యారని.. తన రాజీనామా లేఖను అందించారని సమాచారం. అరగంట తర్వాత తన రాజీనామా లేఖను 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు. అయితే.. ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా ఆయన రాష్ట్రపతి భవన్‌ను సందర్శించడం పలువురిని ఆశ్చర్యపరిచింది. ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి కార్యాలయానికి ధన్‌ఖడ్ రావడంపై రాష్ట్రపతి కార్యాలయ సిబ్బంది మొదట గందర గోళానికి గురైనట్లు- పలు మీడియాల్లో వార్తలు వస్తున్నాయి. రాష్ట్రపతి భవన్‌ను సందర్శించే వారి షెడ్యూల్ చాలా రోజుల ముందుగానే సిద్ధమవుతుంది. అయితే.. ఒక సీనియర్ రాజ్యాంగ నేత ఎలాంటి అపాయింట్‌మెంట్ లేకుండా రాష్ట్రపతి భవన్‌లో కనిపించడం ఇటీవల ఇదే తొలిసారి కావొచ్చని పలువురు పేర్కొంటు-న్నారు. ఇక ధన్‌ఖడ్ రాకతో వెంటనే అప్రమత్తమైన రాష్ట్రపతి భవన్ సిబ్బంది..చివరి నిమిషంలో వీరి భేటీకి అన్ని ఏర్పాట్లు- చేసినట్లు- సమాచారం. ఇక ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ చేసిన రాజీనామాను మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సంతకంతో కేంద్ర హోంశాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ధన్‌ఖడ్ రాజీనామాతో కొత్త ఉప రాష్ట్రపతి వచ్చేవరకు ఇక రాజ్యసభను డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ నడపనున్నారు. ఈ క్రమంలో ఉప రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ ప్రారంభమైంది. ఎన్నిక నిర్వహించడానికి ఈసీ సిద్ధమవుతోంది. ఇందులోభాగంగా లోక్‌సభ, రాజ్యసభలోని ఎలక్టోరల్ కాలేజీ ఎంపీలను సంప్రదిస్తోంది. రిటర్నింగ్ ఆఫీసర్ల పేర్లను ఖరారు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఉప రాష్ట్రపతి పదవికి జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేయడంతో.. తదుపరి ఆ పదవిని చేపట్టబోయే వారు ఎవరనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు కొత్త ఉప రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు- తెలుస్తోంది. ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం మరో 24 గంటల్లోపే ప్రారంభించే అవకాశం ఉన్నట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. కొత్త ఉప రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ నెల రోజుల్లో పూర్తవుతుందని పార్లమెంట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే.. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. ఖాళీగా ఉన్న ఉప రాష్ట్రపతి పదవిని సాధ్యమైనంత త్వరలో భర్తీ చేస్తామని అధికార వర్గాలు వెల్లడించాయి. అయితే.. రాజ్యాంగ నిబంధనల్లో నిర్దిష్ట కాలపరిమితి గురించి ప్రస్తావన లేదు. ఇక ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ అధికారిక నివాసాన్ని ఖాళీ చేసిన తర్వాత ఆయనకు దిల్లీలోని లుటియన్స్‌లోని ప్రభుత్వ బంగ్లాను కేటాయిస్తారని సమాచారం. ఇక ప్రభుత్వ ప్రొటోకాల్ ప్రకారం ఆయనకు భద్రత కొనసాగు తుందని అధికారులు వెల్లడించారు. పార్లమెంటు ఉభయ సభల్లోని సభ్యులు ఉప రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు పార్లమెంటు-లో ఎన్డీయేకు స్పష్టమైన మెజారిటీ- ఉంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతోపాటు రాజ్యసభలో నామినేటెడ్ సభ్యులకూ ఓటుహక్కు ఉంటుంది. లోక్‌సభలో ప్రస్తుతం 542 మంది సభ్యులు ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని బసీర్‌హాట్ సీటు ఖాళీగా ఉంది. రాజ్యసభలో 240 మంది ఉన్నారు. 5 సీట్లు ఖాళీగా ఉన్నాయి. నలుగురు నామినేటెడ్ సభ్యులతో కలిపి ఉభయసభల మొత్తం సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మొత్తంగా 422 మంది సభ్యులు ఎన్డీయేకు అనుకూలంగా ఉన్నారు. ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనవారు మిగిలిన కాలానికి కాకుండా ఐదేళ్లపాటు పదవిలో ఉంటారు.

# స్వాతంత్ర్య పోరాటంలో కొత్త పుంతలు

**ప్రజలను సమీకరించడంలో తిలక్ విజయం**

ముంబై,జూలై23(సమయజ్యోతి):

స్వాతంత్ర పోరాటాన్ని కొత్త పుంతలు తొక్కించిన స్ఫూర్తి ప్రదాత లోకమాన్య బాగంగాధర్ తిలక్.. ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకుని రావడంలో ఆయన కృతకృత్యులయ్యారు. 1856, జులై 23 మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో జన్మించారు. స్వాతంత్‌్యద్యమంలో ఆయన వినాయక ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించి స్వాతంత్‌్యద్యమ కాంక్షను రగిలించారు. ప్రజలను వినాయక ఉత్సవాల పేరుతో సమీకరించారు. వారిలో విప్లవ చైతన్యాన్ని రగిలించారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే ఇవాళ వినాయక చవితి ఉత్సవాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. ప్రజల్లో ఐక్యతకు ఇవి ఎంతగానో దోమదపడ్డాయి. గాంధీజీ దృష్టిలో ఆయన 'ఆధునిక భారత నిర్మాత! నెహ్రూకాయన - 'భారత విప్లవ పిత!' అహింసతో మహాత్ముడు బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడిస్తే... 'ఆలోచన'తో భారతీయులను తట్టిలేపి, తెల్లవారి గుండెల్లో కల్లోలం సృష్టించి... భారతావని నుదిటిన స్వరాజ్య 'హక్కు' తిలకం దిద్దిన బుద్ధిజీవి... బాల గంగాధర్ తిలక్! మనం ఈరోజు వింటున్న ఆత్మనిర్భర్, మేకిన్ ఇండియాను వందేళ్ల కిందటే ఆకాంక్షించిన ఆ దార్శనికుడిగా తిలక్ పేరు గడించారు. ఆయనో తత్వవేత్త, గణితవేత్త, జర్నలిస్టు, రచయిత.. ఉద్యమ కారుడు. తిలక్ దృష్టిలో స్వరాజ్యమంటే కేవలం రాజకీయ స్వాతంత్ర్యం ఒక్కటే కాదు. సాంస్కృతిక, ఆర్థిక స్వాతంత్ర్యం కూడా! సంస్కృతి, విద్య, మీడియా... మూడింటినీ మార్గాలుగా చేసుకొని ప్రజల్ని చైతన్య వంతులను చేయటానికి, భారత జాతీయ అస్థిత్వాన్ని పాదుకొల్ప టానికి కృషి చేశారు తిలక్. ఆత్మనిర్భర్ భారత్... నైపుణ్య భారత్, మేకిన్ ఇండియా...అంటూ ఇప్పుడు మనం ప్రతిరోజూ వినే ఈ పదాల్ని వందేళ్ళ కిందటే మంత్రించారు తిలక్! తన స్వదేశీ అర్థం కేవలం విదేశీ వస్తువులను బాయ్‌కాట్ చేయటమే కాదు... దేశీయంగా మనవాళ్ళు పారిశ్రామికవేత్తలుగా మారాలని, భారత్‌లో తయారీ రంగం విస్తరించాలని కోరుకునే వారు. ఆయనిచ్చిన ఈ స్ఫూర్తితోనే ఈశ్వర్‌దాస్ వర్షిణే పుణె దగ్గర గ్లాస్‌వర్క్స్ ఫ్యాక్టరీ ఆరంభించారు. ముంబైలో జంషెడ్‌జీ టాటాతో కలసి తిలక్ బొంబాయి స్వదేశీ సహకార స్టోర్స్ కంపెనీ మొదలెట్టారు. భారత్‌లో తయారయ్యే వస్తువులను ప్రోత్సహించటం ఈ కంపెనీ ప్రధాన కర్తవ్యం. ట్యుటికోరిన్‌లో చిదంబరం పిళ్ళై షిప్పింగ్ కంపెనీ తెరిచారు. బ్రిటిష్ ఇండియా స్టీమ్ నావిగేషన్ కంపెనీకి అది తీవ్రమైన పోటీనిచ్చింది. చివరకు... మాండలే జైలులో ఉన్నప్పుడు రాసిన గీతారహస్య పుస్తకం అచ్చువేసేందుకు భారత్‌లో తయారైన కాగితాన్నే వాడాలని పట్టుబట్టారు.



# శ్రీశైలంలో వైభంగా ఆరుద్రోత్సవం

శ్రీశైలం,జూలై23(సమయజ్యోతి):

శ్రీశైలంలో బుధవారం ఆరుద్రోత్సవాన్ని వైభంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. ఆరుద్రోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు వైభవంగా స్వర్ణ రథోత్సవం జరిగింది. వేకువజామున శ్రీమల్లికార్జున స్వామికి అర్చకులు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం నిర్వహించారు. ఉదయం 7.30 గంటలకు స్వర్ణ రథంపై కొలువైన స్వామిఅమ్మ వార్లకు శాస్త్రోక్తంగా పూజలు చేసి అర్చకులు మంగళహారతులు సమర్పించారు. భక్తుల శివ నామస్మరణలు, కళాకారుల నృత్య సందడి నడుమ ఆలయ మాడ వీధుల్లో స్వామిఅమ్మ వార్లకు స్వర్ణ రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నటుడు రానాకు ఇడి మరోమారు నోటీసులు

**ఆగస్ట్ 11న హాజరు కావాలని ఆదేశం**

హైదరాబాద్,జూలై23(సమయజ్యోతి):

ఇడి రానాకు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఆగస్టు 11వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. కాగా, రానాతో పాటు నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మిలకు కూడా ఇడి నోటీసులు ఇచ్చింది. ప్రకాశ్ రాజ్ జూలై 30న, విజయ్ ఆగస్టు 6న, లక్ష్మి ఆగస్టు 13న విచారణకు రావాలని స్పష్టం చేసింది. బెట్టింగ్ యాప్‌ల కేసులో విచారణకు హాజరయ్యేందుకు గడువు కావాలంటూ సినీ నటుడు రానా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను కోరిన సంగతి తెలిసిందే. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు నిర్వాహకులు ఇచ్చిన పారితోషికానికి సంబంధించి మనీలాండరింగ్ జరిగిందనే అనుమానంతో ఈడీ దర్యాప్తు చేస్తోంది. బుధవారం రానా ఈడీ ఎదుట హాజరుకావాల్సి ఉంది. ముందస్తు కార్యక్రమాలు, షూటింగ్‌ల వల్ల బుధవారం విచారణకు హాజరు కాలేనని, తనకు కొంత గడువు కావాలని రానా.. ఈడీని కోరారు. ఆయన చేసిన అభ్యర్థనపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు స్పందించారు. ఆగస్టు 11న కచ్చితంగా విచారణకు రావాలంటూ తెలిపారు. మరోవైపు సినీ నటు-లు ప్రకాశ్‌రాజ్ ఈ నెల 30న, విజయ్‌దేవరకొండ ఆగస్టు 6న, మంచులక్ష్మి ఆగస్టు 13 తేదీల్లో విచారణ నిమిత్తం తమ ఎదుట హాజరుకావాలంటూ ఈడీ అధికారులు ఇప్పటికే తమ నోటీసుల్లో పేర్కొన్నారు. ఇంకా పలువురు సెలెబ్రిటీలు, యూట్యూబర్లకు నోటీ-సులు జారీ చేసి విచారించనున్నారు. రాష్ట్రంలో బెట్టింగ్ యాప్‌ల కారణంగా అనేకమంది అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడిన నేపథ్యంలో వివిధ పోలీస్ స్టేషన్లలో ఆయా యాప్‌లపై కేసులు నమోదయ్యాయి. వీటన్నింటినీ కలిపి విచారించే ఉద్దేశంతో ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు- చేసింది. ప్రస్తుతం ఈ అంశంపై సిట్ విచారణ జరుపుతుండగా... మరోవైపు ఇదే కేసులో నిధుల మళ్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం గమనార్హం.

# ఐపిఎస్ సంజయ్‌కు బెయిల్ కేసు

**49 పేజీల హైకోర్టు తీర్పుపై సుప్రీం ఆశ్చర్యం**

న్యూఢిల్లీ,జూలై23(సమయజ్యోతి):

ఏపీకి చెందిన ఐపీఎస్ అధికారి సంజయ్ ముందస్తు బెయిల్‌కు 49 పేజీలతో రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇవ్వడంపై సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ సమయంలోనే ఉన్నత న్యాయస్థానం మొత్తం కేసు విచారణ, 'మినీ ట్రయల్' జరిపినట్లు ఉందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అగ్నిమాపకదళం డీజీగా సంజయ్ అవినీతికి పాల్పడ్డారంటూ దాఖలైన కేసులో ఏపీ హైకోర్టు గతంలో ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ అమానుల్లా నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. అవినీతి జరిగినట్లు- స్పష్టంగా కనిపిస్తున్నా వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా సంజయ్‌కు హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చిందని ఏపీ ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదించారు. 49 పేజీలతో ముందస్తు బెయిల్ తీర్పు ఇవ్వడాన్ని చూసి ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ.. కేసుకు సంబంధించిన ఒప్పంద పత్రం, ఇన్వాయిస్‌లను సమర్పించాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఈనెల 30కి వాయిదా వేసింది.

# డీలర్ల ఖాళీల భర్తీకి డిమాండ్

కామారెడ్డి,జూలై23(సమయజ్యోతి):

పలుచోట్ల రేషన్ షాపులకు డీలర్లు లేక పోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు సన్నబియ్యం సరఫరాతో రేషన్ షాపులకు ప్రజలు వస్తున్నారు. ప్రస్తుతం బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా బియ్యం పంపిణీ చేస్తున్నారు. డీలర్ కూడా బయోమెట్రిక్ పెట్టాలి. ఎవరి పేరిట షాపు ఉందో వారు బయోమెట్రిక్ చేస్తేనే ఆన్‌లైన్ ఓపెన్‌అవుతుంది. ఇన్‌చార్జి ఉన్న గ్రామాలతో పాటు, రెగ్యులర్‌గా ఉన్న గ్రామాల్లో ఒకే వ్యక్తి బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా బియ్యం పంపిణీకి ఆలస్యం అవుతోంది. ఇన్‌చార్జి ఉన్న షాపుల్లో 2, 3 రోజుల్లో బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఈ రోజుల్లో ఎవరైనా లబ్ధిదారులు లేకపోతే రేషన్‌తీసుకునే విలులేదు. స్థానికంగా డీలర్ ఉంటే ఉదయం, సాయంత్రం లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తారు. ఇటీవల పలు గ్రామాల ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి ఈ సమస్య తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే రంగంలోకి దిగి ఖాళీల భర్తీకి పూనుకున్నారు. గ్రామాల్లో ఏళ్ల తరబడి ఈ సమస్య ఉండగా..లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇన్‌చార్జి డీలర్లతోనే నెట్టుకొస్తుండగా..వెంటనే భర్తీ చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం 489 మంది డీలర్లు ఉన్నారు. గతంలో నియమాకమయిన డీలర్ చనిపోవటం, కొందరు వివిధ కారణాలతో వదిలేయటం, అక్రమాలకు పాల్పడిన దృష్ట్యా కొందరిని గతంలో తొలగించటంతో ఖాళీలు ఏర్పడ్డాయి. స్థానికులు పలుమార్లు డీలర్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదు.

# తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

**పరిష్కారం వెదకాలని ప్రభుత్వానికి ఆదేశం**

న్యూఢిల్లీ,జూలై23(సమయజ్యోతి):

తెలంగాణ స్థానికత వివాదానికి పరిష్కారం వెతకాలని.. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణని ఆగస్టు 5వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్ష రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివితేనే స్థానికత వర్తిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఈ నిబంధనలు చెల్లవంటూ తెలంగాణ హైకోర్టు గతేడాది తీర్పు వెల్లడించింది. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాలు చేసింది. గతేడాది మాత్రం పిటీషనర్లకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. ఈ ఏడాది తమకు కూడా స్థానికత నిబంధనల నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో విద్యార్థులు పిటిషన్లు దాఖలు చేశారు. తెలంగాణలో పుట్టి పదో తరగతి వరకు చదివినా స్థానిక కోటా దక్కడం లేదని పిటీ-షన్‌లో పేర్కొన్నారు విద్యార్థులు. 11, 12వ తరగతులు చదవని కారణంగా నీట్‌లో స్థానిక కోటా దక్కక నష్టపోతున్నామని తెలంగాణ విద్యార్థులు సుప్రీంకోర్టుకి వివరించారు. ఈ మేరకు సమస్యకు పరిష్కారం చూపాలని, విద్యార్థులను ఇబ్బందులు పెట్టొద్దంటూ తెలంగాణ ప్రభుత్వానికి ఉన్నత న్యాయస్థానం సూచిస్తూ విచారణ వాయిదా వేసింది.

# భారీ ఉగ్రకుట్రను భగ్నం చేసిన బలగాలు

**నలుగురు ఆల్‌ఖైదా ఉగ్రవాదుల అరెస్ట్**

అహ్మదాబాద్,జూలై23(సమయజ్యోతి):

భారత్‌లో భారీ ఉగ్రకుట్రను గుజరాత్ యాంటీ టెర్రర్ స్క్వాడ్ బుధవారం నాడు భగ్నం చేసింది. అల్‌ఖైదా ఉగ్రవాద సంస్థకు చెందిన నలుగురు టెర్రరిస్టులను అరెస్టు చేసింది. వీరిలో ఒకరిని ఢిల్లీలో, మరొకరిని నొయిడాలో, మరో ఇద్దరిని గుజరాత్‌లోని అహ్మదాబాద్, మోడాసాలో అరెస్టు చేసింది. అరెస్టు చేసిన ఉగ్రవాదులను మహమ్మద్ ఫైక్, మహమ్మద్ ఫర్దీన్, సైఫుల్ ఖురేషి, జీషన్ అలీగా గుర్తించారు. వీరంతా 20-25 ఏళ్ల లోపు వారేనని, దేశంలో భారీ కుట్రలకు వీరు ప్లాన్ చేశారని గుజరాత్ పోలీసులు తెలిపారు. వీరు సోషల్ మీడియాలో ఒకరితో ఒకరు సంబంధాలు నెరపుతున్నట్టు- గుర్తించామని, తదుపరి విచారణ జరుపుతున్నామని తెలిపారు. కాగా, ఢిల్లీ పోలీసులు సైతం గతేడాది ఆగస్టులో అల్‌ఖైదా అనుబంధ టెర్రర్ మాడ్యూల్ గుట్టురట్టు చేశారు. ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో 14 మందిని అరెస్టు చేశారు. వీరికి వివిధ రకాల ఆయుధాల వాడకంలో శిక్షణ ఇచ్చినట్టు గుర్తించారు.

# శ్రీశైలానికి పెరిగిన వరద ఉధృతి

**కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి**

శ్రీశైలం,జూలై23(సమయజ్యోతి):

ఎగువ ప్రాంతాల నుంచి చేరుతున్న వరద నీటి కారణంగా శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి పెరుగుతోంది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వరద వచ్చి డ్యామ్‌లో చేరుతున్నది. ప్రస్తుతం జలాశయానికి 91,812 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. ఇక అవుట్ ఫ్లో 1,14,709 క్యూసెక్కులుగా నమోదైంది. ఒక స్పిల్ వే గేట్ ఎత్తి 27,52 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20 వేల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. ఎడమ గట్టు-, కుడిగట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. ఎడమగట్టు- నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- నుంచి 31,870 క్యూసెక్కులు వరద దిగువకు వెళుతున్నది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 883.80 అడుగుల మేర నీరుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 215.80 టీ-ఎంసీలు కాగా, ప్రస్తుతం 208.72 టీ-ఎంసీల మేర నిల్వ ఉందని అధికారులు తెలిపారు. అయితే, ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్రతోపాటు- ఎగువ ప్రాంతాల్లో వానలు దంచికొడుతున్నాయి. వర్షాలు ఇలాగే కొనసాగితే కృష్ణా నదికి వరద ఇంకా పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# నైట్ పార్క్ చేసిన బస్సు దగ్ధం

**నిప్పు పెట్టిన దుండగులు**

మిర్యాలగూడ,జూలై23(సమయజ్యోతి):

పార్కింగ్‌లో ఉన్న నైట్‌హాల్ట్ ఆర్టీసీ బస్సుకు కొందరు దుండగులు నిప్పుపెట్టారు. ఈ ఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో అర్ధరాత్రి చోటు- చేసుకుంది. మిర్యాలగూడ డిపోనకు చెందిన బస్సును రోజు మాదిరిగానే గ్రామంలోని ప్రధాన బస్‌స్టాప్ కూడలిలో పార్కింగ్ చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు బస్సు వెనుకవైపు నిప్పంటించడంతో మంటలు చెలరేగాయి. గమనించిన డ్రైవర్, కండక్టర్.. పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారమందించడంతో మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో బస్సు వెనుక భాగం టైర్లతో సహా పూర్తిగా దగ్ధమైంది. నిప్పుపెట్టిన ఆకతాయిల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. ఎవరు ఈ పనిచేశారన్నది పోలీసులు ఆరా తీస్తున్నారు.

# అన్ని హాస్టళ్లకు క్వాలిటీ ఫైన్ రైస్

## హాస్టళ్లో ఇక స్టీల్ పాత్రల వినియోగం-గురుకులాల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలి

### ఓరియంటేషన్ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి

**హైదరాబాద్,జూలై23(సమయజ్యోతి):** రాష్ట్రంలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో పౌర సరఫరాల శాఖతో సమన్వయం చేసి, నాణ్యమైన ,ఫైన్ రకం బియ్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడించారు. వసతి గృహాల్లో ఇక నుండి అల్యూమినియం పాత్రలకు బదులుగా స్టీల్ పాత్రలలో వండాలనీ ఆయన ఆదేశించారు. ఇందుకు అయ్యే ఖర్చుల అంచనా నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా, రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో పని చేస్తున్న జోనల్ అధికారులు, ప్రిన్సిపల్స్‌తో ఒరియంటేషన్ కార్యక్రమం హైదరాబాద్ వేదికగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ అవగాహన పెంపొందిం చేందుకు 'మిషన్ ప్రకృతి'పై కుదుర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... గత ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల సమస్యలకు పట్టించుకునే నాధుడు లేడని ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు. ఉద్యోగుల సమస్యలను న్యాయపరంగా పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రిన్సిపాళ్లకు సర్వీస్ మ్యాటర్ కు సంబంధిత అంశాలను నియమావళి మేరకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతంలో విద్యార్థులు డార్మెటరీల్లోనే పాఠాలు విని, అక్కడే తిన్న ఘటనలు విన్నప్పుడు ఎంతో బాధ కలిగింది. ఇకపై హాస్టళ్లను స్వయంగా పర్యటిస్తానన్నారు. సమస్యలు నేరుగా తెలుసుకుంటానని మంత్రి తెలిపారు. విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అందుకోసం ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా గారికి ఇప్పటికే సూచనలు చేసినట్లు- చెప్పారు. ప్రతి హాస్టల్‌కు 15 రోజులకొకసారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వైద్య బృందం వచ్చి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు.తాను కూడా ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి, ఈ గురుకులాల్లోనే చదువుకున్న విద్యార్థినే. బాధ్యతలు తెలిసినవాడినని మంత్రి చెప్పారు. విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా అధ్యాపకులు పనిచేయాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు. విద్యార్థుల హితాన్ని దృష్టిలో పెట్టుకొని, సబ్జెక్ట్ వారీగా వెనుకబడ్డ వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జోనల్ అధికారులకు, ప్రిన్సిపాళ్లకు ఆదేశాలు ఇచ్చారు. డైనింగ్ హాల్స్, మెస్‌లో ఎలాంటి నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూడాలని, వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. సంక్షేమ హాస్టళ్లకు అవసరమైన నిధుల కోసం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో మాట్లాడి వెంటనే మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. పరకాల డిగ్రీ కళాశాల తాత్కాలిక మరమ్మత్తులకు అవసరమైన నిధులను ఇన్‌చార్జి మంత్రితో మాట్లాడి ఆ కలెక్టర్‌తో సమన్వయం చేసుకొని వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ఆయన అక్కడికక్కడే హామీ ఇచ్చారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల డైట్ చార్జీలు, కాస్మెటిక్ ఛార్జీల పెంపుపై దృష్టి సారించలేదని తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మెస్ , కాస్మెటిక్ చార్జిలను పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే యూనిఫాం, షూస్, పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్వీస్ మేటర్, 010 పద్దు వేతనాలు, హెల్త్ కార్డుల పరిష్కారానికి ప్రభుత ముఖ్య కార్యదర్శితో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పిల్లలకు అందించే మెస్ విషయంలో అందులో జరిగే చిన్నపాటి లోటుపాట్లపై ప్రతిపక్షాలు, సోషల్ మీడియాలో బురద జల్లినా, అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి డా. వి.ఎస్. అలగు వర్షిణి మాట్లాడుతూ... ఇంతవరకు గురుకులలో చేపట్టిన విభిన్న వినూత్నమైన కార్యక్రమాలను ఆమె క్లుప్తంగా వివరించారుఈ సందర్భంగా సంక్షేమ వసతి గృహాలకు సంబంధించి పూర్తిగా అండదండలు అందిస్తారని చెప్పిన మంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రభుత్వనికి అండగా ఉండడంతో సంస్థ మరిన్ని నూతన లక్ష్యాలను చేరగలదని ఆమె అభిప్రాయపడ్డారు.

# విచారణ పేరుతో వేధిస్తున్నారు

## తెలంగాణ సిట్‌పై సుప్రీంలో ప్రభాకర్ రావు పిటిషన్

**హైదరాబాద్,జూలై23(సమయజ్యోతి):** ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు మరోసారి సుప్రీంకోర్టు తలుపు తట్టారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరుతో సిట్ అధికారులు వేధిస్తున్నారని పిటిషన్ దాఖలు చేశారు. విచారణ పేరుతో తరుచూ పోలీస్ స్టేషన్‌కు పిలుస్తున్నారని వాపోయారు. ఆగస్టు 4వ తేదీన ప్రభాకర్ రావు పిటిషన్ విచారణకు రానున్నట్లు- సమాచారం. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ చేయకుండా ప్రభాకర్ రావుకు కల్పించిన వెసులుబాటును కొట్టేయాలని ఇప్పటికే సిట్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్.. ఈ కేసు నమోదు కాగానే విదేశాలకు పారిపోయాడు. పోలీసులు ఒత్తిడి, అరెస్ట్ చేయకుండా సుప్రీంకోర్టు రక్షణ కల్పించడంతో తిరిగి హైదరాబాద్ వచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరు అవుతున్నారు. ఇప్పటికే సిట్ అధికారులు ప్రభాకర్ రావును పలుమార్లు విచారించారు.

# యాదాద్రీశుడికి రూ.2,45,48,023 నగదు

**యాదగిరిగుట్ట,జూలై23(సమయజ్యోతి):** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి భక్తుల రాకతో పాటే ఆదాయం కూడా సమకూరుతోంది. ఇటీవల భారీగా వస్తున్న భక్తులతో హుండీ ఆదయం పెరిగింది. ఆలయంలోని హుండీల్లో గత 41 రోజులుగా భక్తులు సమర్పించిన నగదు, నగల కానుకలను బుధవారం ఆలయ సిబ్బంది లెక్కించారు. ఈ లెక్కింపు ద్వారా రూ.2,45,48,023 నగదు సమకూరినట్లు ఆలయ ఈవో వెంకట్రావు తెలిపారు. దీంతో పాటు- బంగారం 38 గ్రాములు, వెండి 2,800 గ్రాములు, వివిధ దేశాల కరెన్సీ లభించాయన్నారు. వీటిని ఎప్పికప్పుడు బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తున్నారు.

# మురికి వాడల పిల్లలకు ఉత్తమమైన విద్య

## ఫతేనగర్‌లో ఉద్భవ్ పాఠశాల ప్రారంభం

### ఐఐఎం పూర్వ విద్యార్థులను అభినందించిన సిఎస్

**హైదరాబాద్,జూలై23(సమయజ్యోతి):** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్, అహ్మదాబాద్ పూర్వ విద్యార్థుల సంఘం హైదరాబాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల కోసం హైదరాబాద్ ఫతేనగర్ పరిధిలోని శాస్త్రి నగర్లో ఉద్భవ్ పాఠశాలను చీఫ్ సెక్రటరీ కే .రామకృష్ణారావు, డిజిపి డాక్టర్ జితేందర్ లు బుధవారం నాడు ప్రారంభించారు. ప్రతిష్టాత్మకమైన మేనేజ్మెంట్ కళాశాలలో ఒకటైన ఐఐఎం హ్మదాబాద్ లో చదువుకున్న పూర్వ విద్యార్థులైన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎస్వి రమణమూర్తి, షణ్ముఖ, హరీష్ కుమార్, సీతారాం ,శ్రీ హర్షలు బోర్డు ట్రస్టీలుగా ఈ ఉద్భవ్ పాఠశాల ను ప్రారంభించారు. మురికివాడ ప్రాంతాల కు చెందిన బాల బాలికలకు విద్యను అందించాలని సదుద్దేశంతో ఈ పాఠశాల ద్వారా ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు నాణ్యమైన విద్యను భోధించనున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు మాట్లాడుతూ.... పేద విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపేందుకు నెలకొల్పిన ఈ పాఠశాల విజయవంతంగా కొనసాగాలని అభిలాషించారు. ప్రజలకు అందించే ఉత్తమ సేవ విద్య అని అభివర్ణించారు. తాను సైతం ఈ రకమైన పాఠశాలలో విద్యను అభ్యసించానని, విద్యార్థులలో ఉన్న సామర్థ్యాన్ని వెలికి తీసి వారికి చక్కటి భవిష్యత్తు ఇవ్వాలని సూచించారు. పేద విద్యార్థులకు సహాయపడేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. డిజిపి జితేందర్ మాట్లాడుతూ..... విద్యను అభ్యసించడానికి పేద గొప్ప తేడాను ఉండవని అందరిలోనూ ప్రతిభ ఉంటుందన్నారు. పురాణాలలో చెప్పినట్లు- హనుమంతుని బలం తనకు తెలియనట్టు- గా... విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ ను ఉపాధ్యాయులు కనుగొని వారిని సరైన మార్గంలో నడిపించినట్లయితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించవచ్చు అన్నారు. పేద విద్యార్థుల కోసం ఐఐఎంఏ పూర్వ విద్యార్థుల సంఘం నెలకొల్పిన ఉద్భవ పాఠశాల పేద విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపుతుందన్నారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు శ్రీ ఆర్. రవి కుమార్ మాట్లాడుతూ....కొత్త ఫతేనగర్ క్యాంపస్ రసూల్‌పురా మరియు ఫతేనగర్ మురికివాడ ప్రాంతాల పిల్లలకు ఆశాకిరణంగా నిలుస్తుందనీ అభిప్రాయ పడ్డారు. నాణ్యమైన విద్యను బోధించడం ద్వారా పేద ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. శివకుమార్ మాట్లాడుతూ.... ఈ క్యాంపస్



ప్రారంభంతో, తెలంగాణ రాష్ట్ర బోర్డు సిలబస్ ప్రకారం ఎల్కేజీ నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు సేవలందించనున్నామన్నారు. విలువలతో కూడిన విద్యను బోధించాలని లక్ష్యంగా పెట్టు-కున్నామన్నారు.ఫండ్ రైజింగ్ కమిటీ- చైర్మన్ టి. మురళీధరన్ ఉద్భవ్ పాఠశాలల విశిష్టతను తెలియజేశారు. ఉన్నత విద్య మరియు అర్ధవంతమైన కెరీర్‌లను అందిస్తున్నాయన్నారు .కాగా, గతంలో నెలకొల్పిన ఉద్భవ పాఠశాలతో కలిపి ప్రస్తుతం1,086 మంది విద్యార్థులు , 55 మంది ఉపాధ్యాయులు , 3 ప్రధానోపాధ్యాయులు , 11 మంది సహాయక సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. ఫతేనగర్ క్యాంపస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కోరమండల్, ఈ వై, సిగ్నోడ్, ఆర్బిఎల్ బ్యాంక్, నా కూడా కెమికల్స్ ప్రతినిధులతో పాటు- శాంత కుమారి, వీరేశ్వర్, రంగా కోట, తిరుమల రావు లను చీఫ్ సెక్రటరీ, డిజిపిలు సన్మానించారు.

# నిరుపేదలకు అండగా నిలవాలి

## వారికి ఆసరా అందించి స్థిరపడేలా చేయాలి

### ఫిక్కీ మహిళా పారిశ్రామికవేత్తలతో కలెక్టర్

**విజయవాడ,జూలై23(సమయజ్యోతి):** ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న నిరుపేదలకు ఆసరాను అందించి, జీవితంలో స్థిరపడేలా ఫిక్కీ మహిళాపారిశ్రామికవేత్తలు మార్గదర్శకులుగా నిలవాలని.. ప్రభుత్వం పేదరికాన్ని నిర్మూలించాలనే ఉద్దేశంతో అమలుచేస్తున్న పీ4 విధానంలో భాగస్వాములుగా ముందుకురావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మిశ కోరారు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ విజయవాడ ప్రతినిధులతో బుధవారం జిల్లా కలెక్టర్ లక్ష్మిశ కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో పీ4 విధానం అమలుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదరికాన్ని సమూలంగా నిర్మూలించి, 2047 నాటికి స్వర్ణాంధ్రను సాధించాలనే లక్ష్యంతో పీ4 విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పేదలు పూర్తిస్థాయిలో పేదరికం నుంచి బయటపడలేకపోతున్నారనే విషయాన్ని గుర్తించి, పీ4 విధానంలో మార్గదర్శులు ద్వారా నిరుపేదలైన బంగారు కుటుంబాలను ఎంపిక చేసుకొని వారిని దత్తత తీసుకోవడం ద్వారా ఆయా కుటుంబాలు వారు ఆర్థికంగా, కుటు-ంబ పరంగా ఆశించిన స్థాయిలో ఆర్థిక, ఆరోగ్య పరిపుష్టిని సాధించేవరకు చేయూతనివ్వడం ముఖ్య ఉద్దేశమన్నారు. పీ4 విధానం ద్వారా బంగారు కుటు-ంబాన్ని ఎంపిక చేసుకొని ఆ కుటు-ంబంవారు ఎదుర్కొంటున్న సమస్యలను గమనించి విద్య, వైద్యం, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాల్లో ఆసరా ఇచ్చేందుకు ఆర్థిక పరిపుష్టి సాధించిన వారు మార్గదర్శులుగా ముందుకురావాలని సూచించారు. జిల్లాలో 86 వేల బంగారు కుటు-ంబాలను గుర్తించడం జరిగిందని, ఇప్పటికే దాదాపు 3,700 మంది మార్గదర్శులు ముందుకురావడం అభినందనీయమన్నారు. ఎఫ్ఎల్‌వో మహిళా పారిశ్రామికవేత్తలు.. సామాజిక దృక్పథంతో నిరుపేదలను ఆదుకోవడం ద్వారా రాష్ట్రాభివృద్ధిలో తమవంతు సహకారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం ఆశించిన ఫలితాల సాధనకు పీ4 విధానంలో భాగస్వాములై బంగారు కుటు-ంబాలకు ఆసరా అందించాలని కలెక్టర్ లక్ష్మిశ మహిళా పారిశ్రామికవేత్తల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఎఫ్ఎల్‌వో ప్రతినిధులు స్పందిస్తూ తమ సంస్థ ఆధ్వర్యంలో త్వరలో సమావేశాన్ని నిర్వహించి బంగారు కుటు-ంబాలను వ్యక్తిగతంగా, సంస్థ పరంగా ఎంపిక చేసుకొని అండగానిలిచేందుకు తమవంతు కృషిచేస్తామని తెలిపారు. పేదలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు పీ 4 విధానం ఎంతో వినూత్నమైనదని.. ఇందులో భాగస్వాములు కావడం తమవంతు బాధ్యతగా గుర్తిస్తున్నామని పేర్కొన్నారు.??సమావేశంలో ఎఫ్ఎల్‌వో - విజయవాడ సీనియర్ వైస్ ఛైర్‌పర్సన్ సుప్రియా మాలినేని, సెక్రటరీ సుమబిందు అట్లూరి, -టె-జరర్ తుల్జాభవానీ దేవినేని, జాయింట్ సెక్రటరీ దీప్తి చలసాని, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య పాల్గొన్నారు.

# ఐటీఐ,అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశాల కోసం దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :** జిల్లా కేంద్రం ఆదిలాబాద్ లో గల కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలలో,అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశాల కోసం టీ - గేట్ కమిటీ మెంబర్స్ కు దిశా నిర్దేశం చేశారు.తెలంగాణ ప్రభుత్వం ఉపాధి మరియు శిక్షణా శాఖ ప్రభుత్వ ఐటీఐ,ఆదిలాబాద్.జిల్లా ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ,ఆదిలాబాద్ నందు టీ - గేట్ (తెలంగాణ గేట్ ఫర్ అడప్టివ్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్) సమావేశంలో పారిశ్రామికవేత్తలు తమ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలపై అవగాహన కలిపి,తాము కోరుకొనే షార్ట్‌టర్మ్ కోర్సులు వివరించారు.వారి సూచనల మేరకు సంబంధిత కోర్సులు రూపకల్పన చేసి,యువతకు శిక్షణనిచ్చి,పరిశ్రమలలో ఉద్యోగావకాశాలు కల్పించడంపై చర్చ జరిగింది.ఈ కార్యక్రమం ద్వారా యువతకు నైపుణ్యాల అభివృద్ధి,పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ మరియు ప్లేస్‌మెంట్ అవకాశాలు పెరిగే దిశగా తగిన చర్యలు చేపట్టనున్నట్టు అధికారులు తెలియజేశారు.గణేష్ కుమార్ డిఐఈఓ, కే శ్రీనివాస్ రెడ్డి డిఇఓ ఆదిలాబాద్,డాక్టర్ జై సంగీత ప్రిన్సిపాల్ జి డి సి ఎస్ ఆదిలాబాద్,డాక్టర్ అతీక్ బేగం ప్రిన్సిపాల్ జిడిసి ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజ్ ప్రిన్సిపల్స్ తో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐటిఐ లలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఈ సంవత్సరానికి విద్యార్థిని విద్యార్థులకు ప్రవేశం పొందుటకు మొబలైజేషన్ క్యాంపెయిన్ నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమానికి టీ - గేట్ స్పెషల్ ఆఫీసర్ రాజా,టీ- గేట్ కమిటీ చైర్మన్ బాలూరి గోవర్ధన్ రెడ్డి,వైస్ చైర్మన్ ఈ. ముత్యం రెడ్డి,కన్వీనర్ పి. శ్రీనివాస్,ప్రిన్సిపాల్ గవర్నమెంట్ ఐటీఐ,ఆదిలాబాద్ సభ్యులు ఆర్.శ్రీనివాస్ ప్రిన్సిపాల్, గవర్నమెంట్ ఐటీఐ ట్రైబల్,ఉట్నూర్, జిల్లా పరిశ్రమల సంఘ అధ్యక్షులు రాజు చింతవార్,హెచ్.ఆర్. మేనేజర్ హరీష్, ఇతర ప్రముఖ పారిశ్రామికవేత్తలు,విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.




# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

## : కార్యశాలలో బిజెపి నాయకులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ** కేంద్ర ప్రభుత్వం గ్రామ స్వరాజ్యం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని, పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డ కార్యకర్తలను స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికవడానికి కలసికట్టుగా కృషి చేయాలని ప్రభారీ ముస్కు భూమేశ్వర్,బాల్కొండ మండల కేంద్రంలో బుధవారం మండల బిజెపి అధ్యక్షులు అంబటి నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యశాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని, కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ మాట్లాడారు. ప్రతి కార్యకర్త తనకే టికెట్ వచ్చినట్టుగా భావించి ఎన్నికల్లో పనిచేసి జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్ లను గెలుపించి, నరేంద్రమోడీకి కానుక ఇవ్వాలన్నారు. అంబటి నవీన్ మాట్లాడుతూ పార్టీ ఎవరికీ టికెట్ ఇచ్చిన అందరి నిర్ణయాలు గౌరవించి టికెట్ ఇస్తుందని, ఎంపీ ధర్మపురి అరవింద్ కార్యకర్తలను నాయకులుగా గెలిపించడానికి తాపత్రాయ పడుతున్నారన్నారు. కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తే బాల్కొండ బీజేపీదే అన్నారు. ఈ సమావేశంలో మండల ఎన్నికల కన్వీనర్ శేరియాల సాయి కార్తీక్, ప్రధాన కార్యదర్శి సాయికిరణ్, ఉపాధ్యక్షులు కాల రవి, బిజెపి బిజెపి అనుబంధ సంఘాల నాయకులు సందడికారి కౌడ భావన్న, బూసం సత్యనారాయణ, గడీల రాజేందర్, కార్యదర్శులు గెంట్యాల సాగర్, కద్తల్ రాజేశ్వర్, తోట చిన్నయ్య, ఆరెపల్లి నర్సయ్య, ముప్కాల్ ప్రభారీ శేరియాల జగన్, లింగాగౌడ్, పట్టణ అధ్యక్షులు ముత్యాల నందిన్, చేపూర్ గంగాధర్, కళ్లెం సుధాకర్, కొత్తింటి రాకేష్, జక్కం శ్రీకాంత్, సుంకం శ్రీనివాస్, భూమేష్, గిరి, దేవేందర్, అశోక్, రాము, రమేష్, సాయి, శేఖర్, గంగాధర్, లింగం, సుదర్శన్, నవీన్, రవీందర్, నర్సయ్య, రాజేశ్వర్, రాంకిషన్, రెడ్డి, నరేష్, వినోద్ పాల్గొన్నారు.



# కంచగచ్చిబౌలి భూములపై విచారణ

## తదుపరి విచారణ 13కు వాయిదా

**న్యూఢిల్లీ,జూలై23(సమయజ్యోతి):** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. వాదనలు విన్న అనంతరం ఈ విచారణని ఆగస్టు 13వ తేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూముల్లో చేపట్టిన పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన చర్యలపై తెలంగాణ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌పై రి÷-లపై దాఖలుకు ప్రతివాదులు సమయం కోరారు. ప్రతివాదుల విజ్ఞప్తి మేరకు తదుపరి విచారణను ఆగస్టు 13వ తేదీకి వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అన్ని చర్యలు తీసుకున్నట్లు- తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొంది ప్రభుత్వం. కంచ గచ్చిబౌలి భూముల్లో అనుమతులు లేకుండా చెట్లు- కొట్టేసిన వ్యవహారంపై సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది సుప్రీంకోర్టు. గత విచారణ సందర్భంగా... స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో తీసుకున్న చర్యలను అఫిడవిట్ రూపంలో తెలంగాణ ప్రభుత్వం స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసింది.

# ములుగు జిల్లాలో భారీ వర్షాలు

## బొగత జలపాతం పరవళ్లు

**ములుగు,జూలై23(సమయజ్యోతి):** ములుగు జిల్లాలో భారీగా వర్షాలుకురుస్తున్నాయి. వాగులు వంకలు పొంగుతున్నాయి. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. వాజేడులో కుండపోత వర్షాలతో బొగత జలపాతం పరవళ్లు తొక్కుతోంది. ఈ నేపథ్యంలో పర్యటకుల భద్రత దృష్ట్యా ఈ జలపాతాన్ని తాత్కాలికంగా మూసివేయాలని అటవీశాఖ అధికారులు నిర్ణయించారు. ఈ నెల 26 వరకు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఈ జలపాతం మూసిఉంటుందని ములుగు జిల్లా ఫారెస్ట్ అధికారి ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ జలపాతం ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో ఇప్పటికే అప్రమత్తమైన అధికారులు.. హెచ్చరిక బోర్డులను ఏర్పాటు- చేశారు. సందర్శకులను అనుమతించడంలేదు. మరోవైపు, ముత్యందార, కొంగల, మామిడిలొద్ది, కృష్ణాపురం జలపాతాలను సైతం శాశ్వతంగా మూసివేస్తున్నట్లు-ప్రకటించారు. పర్యటకులను ఆయా జలపాతాల వద్దకు అనుమతించబోమని తెలిపారు. ఎవరైనా తమ సూచలను ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తామని, పోలీసు కేసు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు.

# ప్రజా ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో కీలకమని

# నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి,

# జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.





**మెదక్ జిల్లా ప్రతినిధి**

**( సమయజ్యోతి )( జులై 23 )**

బుధవారం పెద్ద శంకరంపేట రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్డీవో రమాదేవి, ఇతర అధికారులతో కలిసి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ అత్యంత నిరుపేదలకు రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియ చేపట్టిందని ప్రభుత్వం చేసిన ఘనతగా పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని మెదక్ జిల్లాలో 9,960 కొత్త రేషన్ కార్డులు మంజూరి చేస్తున్నామని, సుమారుగా 34 వేల కుటుంబాలు రేషన్ కార్డులో పేర్లు నమోదు చేయడం జరిగిందని, 45 వేల కుటుంబాలకు మెదక్ జిల్లా వ్యాప్తంగా రేషన్ కార్డుల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామన్నారు. గతంలో మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకుని రేషన్ కార్డు రాక ఇబ్బందులు పడ్డ వారిని కూడా గుర్తించి వారందరికీ అర్హత మేరకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. రేషన్ కార్డు ప్రక్రియ అనేది నిరంతరంగా కొనసాగుతుందని ఇంకా ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే వారికి కూడా అందిస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెద్ద శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు పట్టిక, మందుల స్టాక్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ పరిశీలించి వైద్యశాల సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**గండీడ్ ( సమయజ్యోతి రిపోర్టర్ )జూలై 23**



ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యారంగ పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యు ఎస్ పి సి మూడు దశల పోరాటంలో భాగంగా ఈ రోజు మహబూబ్నగర్ జిల్లా టి ఎస్ యు టి ఎఫ్ గండీడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆఫీసర్ ఆర్ ఐ ఓ కి మెమోరండం సమర్పించడమైనది. మండల అధ్యక్షులు గంట శ్రీనివాస్, మరియు ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య మాట్లాడుతూ అన్ని క్యాడర్ల బదిలీలు పదోన్నతులు షెడ్యూల్ తక్షణమే విడుదల చేయాలి గెజిటెడ్ హెడ్మాస్టర్ స్కూల్ అసిస్టెంట్ ప్రైమరీ హెడ్మాస్టర్ ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చెయ్యాలి జీవో నెంబర్ 25ను సవరించాలి ప్రతి పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి 40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలో తరగతికొక టీచర్ ఉండాలి ఉన్నత పాఠశాల సబ్జెక్టు వర్కులోడుకు అనుగుణంగా టీచర్ పోస్టులు కేటాయించాలి అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల పెన్షన్ బెనిఫిట్స్ విడుదల చేయాలి సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాల జీతాన్ని వెంటనే చెల్లించాలి సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను బేసిక్ పే అమలు చేయాలి మోడల్ స్కూల్స్ గురుకుల సిబ్బందికి 010 ద్వారా వేతనాలు చెల్లించాలి జీవో 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలి గురుకుల పాఠశాలలో టైం టేబుల్ శాస్త్రీయంగా సవరించి విద్యార్థులు ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్పు చేయాలి పైన పేర్కొన్న డిమాండ్లన్నీ కూడా పరిష్కారం చేయాలని అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్.యు.టి.ఎఫ్ మండల అధ్యక్షులు గంట శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, సీనియర్ నాయకులు లావుడ్యా సేవియా,మండల ఉపాధ్యక్షులు అంకిల్ల గోవిందు, కోశాధికారి కె.వెంకటయ్య, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై

# చర్యలు తీసుకోవాలి

## ఏబీవీపీ తెలంగాణ ప్రాంత హాస్టల్ కన్వీనర్ వేల్పుల రాజకుమార్

**నర్సంపేట (సమయజ్యోతి ప్రతినిధి) జులై 23**




అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కన్వీనర్ బానోత్ శ్రవణ్ అధ్యక్షతన నర్సంపేట కేంద్రంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ తెలంగాణ ప్రాంత హాస్టల్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ఎస్ సి గురుకులంలో అసలు ఏం జరుగుతుంది అని? విద్యార్థుల హక్కులను,ప్రిన్సిపాల్ చలపతి కాలరాస్తున్నాడు అని విద్యార్థులను బంధించినట్టుగా తమ సమస్య లు చెప్పుకోకుండా అడ్డుకుంటున్నారు అని అన్నారు, గురుకులంలోనీ విద్యార్థుల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చెయ్యగా మా ఇష్టం మేం విద్యార్థులతో మాట్లాడనివ్వం ,సమస్యలు ఏం లేవు,అంత నా ఇష్టం అన్నట్టుగా ప్రిన్సిపాల్ వైఖరి ఉంది అన్నారు, గురుకులం లో కేవలం తమకు అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే అనుమతులు ఇస్తూవిద్యార్థులను నిర్బంధిస్తున్నాడు అన్నారు, అదే విధంగా గురుకులంలో తన ఇష్టారాజ్యం అని అధికారులు నన్నేం ఏం చేయలేరు అని అనడం బాధాకరం అని, గురుకులంలోని సమస్యలు తమ దృష్టి కి వచ్చాయి అని ఈ సందర్బంగా విద్యార్థులతో సమస్యలు తెలుసుకుందామని వెళ్తే సమస్యలు చెప్పే విద్యార్థులను టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేయడం ప్రిన్సిపాల్ కు సరి కాదు అన్నారు, ఇలా ఇష్టారాజ్యంగా గురుకులంలో విద్యార్థులపై పెత్తనం చేస్తున్న అధికారులు చోద్యం చూస్తున్నారని కనీసం గురుకులన్నీ పట్టించుకోవడమే మానేశారు అని ఇకనైన అధికారులు వెంటనే స్పందించి ప్రిన్సిపాల్ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ బానోతు శ్రవణ్,సిద్దు, చరణ్,గణేష్,గౌతం తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు నిరంతర విద్యుత్: మంత్రి

**రాజమహేంద్రవరం,జూలై23(సమయజ్యోతి):**

గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. ప్రధానంగా విద్యుత్ సదుపాయాల్లో ఎక్కడా అంతరాయం లేకుండా చర్యలకు ఉపక్రమించారు. గోదావరి పుష్కరాలకు విద్యుత్ శాఖ సిద్ధంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. ఇదిలావుంటే క్షేత్రస్థాయిలో సూర్యఘర్, ఆర్డీఎస్ఎస్ పనులు వేగవంతం చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యేలు బుచ్చయ్య చౌదరి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. పీఎం సూర్యఘర్, ఆర్డీఎస్ఎస్ పనుల తీరును మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. పీఎం సూర్యఘర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. రైతులకు వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేయాలన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్లకు 2 రోజుల శిక్షణ.

## - రీజనల్ మేనేజర్ ఎస్ భవాని ప్రసాద్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ ఆర్టీసీ డిపోలో బుధవారం రెండు రోజుల పాటు రోడ్డు భద్రత పై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని రీజనల్ మేనేజర్ ఎస్ భవాని ప్రసాద్ ప్రారంభించారు. ఎస్ఎం భవాని ప్రసాద్ మాట్లాడుతూ ఆదిలాబాద్ రీజియన్ లో తమ సర్వీస్ లో యాక్సిడెంట్స్,డామేజ్ చేసినటువంటి 46 మంది డ్రైవర్లను ఎంపిక చేసి వారికి జులై 22,23 రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ రెండు రోజుల శిక్షణలో ఎంవీఐ,ట్రాఫిక్ సిఐ,లా ఆఫీసర్,యోగ టీచర్లు,డాక్టర్ లచే డ్రైవర్లకు శిక్షణ ఇస్తారని చెప్పారు. ప్రయాణికులను సురక్షితంగా గమనిస్తానాలకు చేర్చేలని,వర్షాకాలంలో పాటించాల్సిన మెలకువలు తెలుసుకొని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకొని,ఆర్టీసీ సంస్థను అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని డ్రైవర్లకు సూచించారు.



# మీనాక్షి నటరాజన్ కు కాంగ్రెస్ ఇంచార్జీ జన్మదిన శుభాకాంక్షలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ కు సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ కేకే.మహేందర్ రెడ్డి, వాట్సాప్ వేదికగా బుధవారం హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# పల్నాడు జిల్లాలో దారుణం

## తండ్రీకొడుకుల దారుణ హత్య

## నిందితుడు గడ్డం అనిల్ కుమార్ రెడ్డి అరెస్ట్

**బాపట్ల,జూలై23(సమయజ్యోతి):**

ఉమ్మడి ప్రకాశం జిల్లా సంతమాగులూరు మండలం పాత మాగులూరు శివారులో తండ్రీ కొడుకు దారుణ హత్యకు గురయ్యారు. పల్నాడు జిల్లా నరసరావుపేట కోర్టు వద్ద తండ్రి కొడుకులు వీరాస్వామి రెడ్డి, ప్రశాత్ రెడ్డిని బుధవారం కొందరు వ్యక్తులు కిడ్నాప్ చేసి.. కారులో తరలించారు. ఆ తరవాత వారిని శివారులో గొంతుకోసి హత్య చేశారు. ఈ ఘటనలో ప్రధాని నిందితుడు గడ్డం అనిల్ కుమార్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అందులో భాగంగా నిందితుడు గడ్డం అనిల్ కుమార్ రెడ్డిని విచారిస్తున్నారు. అయితే ఆర్థిక లావాదేవీల్లో విబేధాల కారణంగానే వీరిద్దరిని ప్రత్యర్థులు హత్య చేశారని పోలీసులు వివరించారు. కిడ్నాప్ చేస్తుండగా ఈ విషయాన్ని అక్కడే ఉన్న స్థానికులు చూసి.. ఆ కారును బైక్‌పై వెంబడించారు. అంతేకాకుండా.. ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. ఇక ఈ తండ్రీ కొడుకులను సంతమాగులూరు మండలం పాత మాగులూరు వద్దనున్న రియల్ ఎస్టేట్ వెంచర్‌లోకి తీసుకు వెళ్లి.. వారి గొంతు కోసం హత్య చేశారు. ఇంతలో బైక్‌పై వచ్చిన స్థానికులతోపాటు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఆ క్రమంలో వారంతా కలిసి.. ఈ కేసులో ప్రధాన నిందితుడు అనిల్ కుమార్ రెడ్డిని పట్టుకున్నారు. మరోవైపు గొంతు కోయడంతో ఆ తండ్రీకొడుకులు ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. వారి మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న బాధిత కుటుంబికులు.. ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. ఇక ఈ ఘటనలో నిందితులు ఉపయోగించిన స్కార్పియో కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ హత్య వెనుక ఎవరెవరూ ఉన్నారనే కోణంలో దర్యాప్తు జరుపుతున్నారు.

# 2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

- ఎడారిలో ఒయాసిస్సు..దుబాయ్ అభివృద్ధి
- అక్కడి అభివృద్ధిలో భారతీయు పాత్ర
- జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు
- పెట్టుబడులకు అనుకూలంగా ఆంధ్రప్రదేశ్
- ఆన్‌లైన్‌లోనే ఏకకాలంలో అనుమతుల ప్రక్రియ
- ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సులో సీఎం చంద్రబాబు



**విజయవాడ,జూలై23(సమయజ్యోతి):**

సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ఆర్థిక సంస్కరణలు, 1995లో టెక్నాలజీ రివల్యూషన్‌తో పరిస్థితి మారిందని తెలిపారు. ఏడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని కొనియాడారు. సరికొత్త ఆలోచనలతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమని నొక్కిచెప్పారు. వికసిత్ భారత్‌తో 2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని వ్యాఖ్యానించారు. ఏపీలో 2026 జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు- చేస్తామని ప్రకటించారు. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం హర్షణీయమని అన్నారు. ఇదే సందర్భంలో దుబాయ్‌ను చూస్తుంటే తనకు అసూయ వేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని, పట్టుదలకు అది నిదర్శనంగా నిలిచిందని అన్నారు. విజయవాడలో నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సుకు సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయి. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం ఉండటం సంతోషకరం అన్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యం. నూతనంగా ఆలోచించడం వల్లే కొత్త ఆవిష్కరణలు పుట్టు-కొస్తున్నాయి. యూఏఈతో భారత్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి.ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో భారత్‌కు అపార అవకాశాలు వచ్చాయి. ఉమ్మడి ఏపీలో విజన్ 2020 రూపొందించి రాష్ట్రాభివృద్ధి మెరుగుపరిచాం. రాష్ట్రంలో 2026 జనవరి నాటికి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు- చేస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 575 సేవలు అందిస్తున్నాం. ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండదన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి తీసుకొస్తున్నాం. మెరుగైన సాంకేతికతతో అద్భుతాలు సృష్టించే కాలమిది. ఆరోగ్యం, సంపద, సంతోషకర సమాజ స్థాపనే మా లక్ష్యం. ప్రభుత్వం, ప్రైవేటు- భాగస్వామ్యంతో రహదారుల వంటి అన్ని పనులు చేస్తున్నాం అని తెలిపారు. కొత్తగా పీ4 విధానం తీసుకొస్తున్నాం.. పబ్లిక్, ప్రైవేటు-, పీపుల్ పార్టనర్‌షిప్. లులు మాల్ అంతర్జాతీయంగా రిటైల్ కేంద్రాలు నిర్వహిస్తోంది. దావోస్‌లో నాలుగైదు సార్లు లులు మాల్ ప్రతినిధులను కలిసి ఏపీలో పెట్ట-బడులు పెట్టాలని కోరాం. విజయవాడ, విశాఖలో లులు మాల్స్ ఏర్పాటుకు ఆ సంస్థ ముందుకొచ్చింది. భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదే. గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఎగుమతులకు విశాఖ, కాకినాడకు విస్తృత అవకాశాలు ఉన్నాయి. మొట్ట మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీనే. గ్రీన్ ఎనర్జీలో ఆకాశమే హద్దుగా అవకాశాలు ఉన్నాయి. త్వరలోనే గూగుల్ విశాఖలో అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయనుందని వివరించారు. ఆరోగ్య రంగంలోనూ బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో పనిచేస్తున్నాం. సుందరమైన హరిత నగరంగా అమరావతిని నిర్మిస్తాం. ఈ ఏడాది 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షిస్తాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం మార్చుకున్నాం. రాష్ట్రంలో మౌలిక వసతులకు ఎలాంటి కొరత లేదు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. నీటి వనరుల పరంగా, వ్యవసాయ రంగంలో ఏపీ అగ్రస్థానంలో ఉందని సీఎం వివరించారు. నేను జనవరిలో అబ్దులా బిన్‌ను కలిశాను.. అప్పుడు ముందు ఏపీకి రావాలని కోరాను. ఏపీ గురించి మీకు అప్పుడే అర్థం అవుతుందని చెప్పాను. ఇచ్చిన మాట ప్రకారం ఆయన ముందు ఆంధ్రప్రదేశ్‌కే వచ్చారు. యూఏఈని ఓ దేశంగా చూస్తే ప్రతి దేశానికి కొంత అడ్వంటేజ్ ఉంటుంది. దుబాయ్ ప్రాంతంలో 50 డిగ్రీల టెంపరేచర్, ఎడారి ఉన్నా ఆ ప్రాంతాన్ని వారు స్వర్గంలా మార్చారు. అక్కడి అభివృద్ధిని చూశానని.. వారు ఇంటర్నెట్ సిటీకి రూపకల్పన చేస్తే.. నేను హైటెక్ సిటీ ఏర్పాటు- చేశా. 2021లో మనం కరోనా వల్ల భయపడ్డాం.. ఆ సమయంలో యూఏఈ ఇస్టోపియాను తీసుకువచ్చారు. డిఫరెంట్‌గా ఆలోచిస్తే మనం ఉన్నత శిఖరాలకు చేరుకుంటాం. ఇండియాను ఎవ్వరూ వ్యాపార పరంగా విస్మరించలేరు. డెమోగ్రఫిక్, డివిడెంట్ కేవలం ఇండియాకు మాత్రమే ఉంది. చాలా దేశాలు వయస్సు సమస్యతో ఇబ్బందులు పడుతున్నాయి. ఇండియాలో సరైన సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉన్నారు' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. '2024 నుంచి 2025లో వంద బిలియన్ యూఎస్ డాలర్ల వ్యాపారం యూఏఈకి ఇండియాకు మధ్య జరిగింది. గత పదేళ్లగా 11వ స్థానం నుంచి నాల్గో స్థానానికి ఇండియా చేరుకుంది. 2047కి ఇండియా ప్రపంచంలోనే నెంబర్ వన్ అవుతుంది. ఆదిశగా మేము ప్రయత్నం చేస్తున్నాం. జనవరి 1వ తేదీ నాటికి మొదటి క్వాంటం కంప్యూటింగ్ ఏపీ నుంచి పనిచేస్తుంది. మీరు ఇండియాలో పెట్టు-బడులు పెడితే అన్ని అనుమతులు ఆన్‌లైన్ ద్వారా ఇస్తాం. మీరు ఏ ప్రభుత్వ ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరం లేదు. మా హ్యాండ్ హోల్డింగ్ ఉంటుంది. దుబాయ్, యూఏఈ ప్రభుత్వాలు ఈ విషయంలో చాలా బాగా పనిచేశాయి. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా నినాదం.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ నినాదం. ఏపీకి యూనిక్ అడ్వాంటేజ్‌లు ఉన్నాయి. 1000 కిలోమీటర్లు తీరప్రాంతం ఉంది. ఉత్తర, దక్షిణ భారత దేశాలను రైల్వే ద్వారా కలిపేది విజయవాడ మాత్రమే. ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు మన పోర్టుల ద్వారా కనెక్ట్ కావాలని అనుకుంటు-న్నాయి. ఏ ఇతర రాష్ట్రాలు పెట్టు-బడిదారులకు ఇంత బలాన్ని ఇవ్వలేదు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ, పోర్టులు ఉండటం అమ్మోనియా, గ్రీన్ ఎనర్జీలకు ఎంతో కీలకం అవుతాయి. మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీ నుంచి వస్తుంది. పాపికొండలు, అరకు వ్యాలీ, లంబసింగి లాంటి ప్రాంతాలు మదనపల్లి, అనేక దేవాలయాలు రాష్ట్రంలో ఉన్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి మక్కా వరకూ నేరుగా విమానం పంపుతాం. కమర్షియల్, హస్పిటాలిటీ-, టూరిజంలలో అనేక ఉపయోగాలు ఉన్నాయి. త్వరలోనే విశాఖకు గూగుల్ వస్తుందని.. ప్రపంచంలోనే అతిపెద్ద డేటాసెంటర్ పెడుతోంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సదస్సుకు పలు దేశాల ప్రతినిధులు హాజరై పెట్టుబడి అవకాశాలు, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఏపీలో పెట్టుబడులు ప్రోత్సహించడమే లక్ష్యంగా పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో సమ్మిట్ నిర్వహించారు. యూఏఈ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. భారత్ - యూఏఈ ఆర్థిక సంబంధాల బలోపేతంపై చర్చించారు. పెట్టుబడులకు ముఖద్వారంగా ఏపీ అనే అంశంపై సీఎం మాట్లాడారు. ఈ సమావేశంలో ఇన్వెస్టోపియా సీఈఓ డాక్టర్ జీన్ ఫేర్స్, సీఐఐ వైస్ ప్రెసిడెంట్, భారత్ బయోటెక్ ఎండీ డాక్టర్ సుచిత్ర కె.ఎల్ల, పాల్గొన్నారు.

# దళిత యువకుడిపై దాడి అంటూ దుష్ప్రచారం

## మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడి

**అమరావతి,జూలై23(సమయజ్యోతి):**

మంత్రి వాసంశెట్టి సుభాష్ అనుచరులు ఓ దళిత యువకుడిపై దాడి చేశారంటూ సోషల్ మీడియాలో జరుగుతోన్న ప్రచారంపై మంత్రి సుభాష్ స్పందించారు .. అమరావతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. మొన్న అమలాపురం ఘటనలో ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంతమంది డబ్బులు తీసుకున్నారు.. ఉద్యోగాలు రాకపోవడంతో డబ్బులు ఇచ్చిన వారు దాడి చేశారని తెలిపారు.. అయితే, దాడి చేసినవారు. నా అనుచరులు అని వైసీపీ బ్యాచ్.. నా పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.. అవసరం లేని విషయాలు ట్రోల్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు.. గత ప్రభుత్వంలో దాచుకున్న జగన్ మద్యం తాగి మాట్లాడుతున్నారు అంటూ ఎద్దేవా చేశారు.. ఇక, నా అనుచరులు దాడి చేశారు అంటున్నారు.. అనుచరులు అంటే నా తో తిరిగారా..? నా కారు ఎప్పుడైనా ఎక్కారా..? అని ప్రశ్నించారు మంత్రి వాసంశెట్టి సుభాష్.. ఇక, సంక్షేమ పథకాల విషయంలో ప్రభుత్వం స్పష్టంగా ఉందన్నారు మంత్రి సుభాష్.. అర్హులు అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్న ఆయన.. త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం అని ప్రకటించారు.. సంక్షేమంతో పాటు అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టామని వెల్లడించారు.. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఐటీలో పెట్టుబడులు వస్తున్నాయి.. యువతకు కొత్త ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతున్నాయని మంత్రి వాసంశెట్టి సుభాష్.. వెల్లడించారు


# ప్రతిష్టాత్మక సంస్థల పెట్టుబడులు

## పెట్టుబడులపై మరో ముందుడు

- విశాఖలో నాలుగు సంస్థల ఏర్పాటుకు అంగీకారం
- సిఎం చంద్రబాబు సమక్షంలో 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం
- భవిష్యత్ పెట్టుబడులకు అనుగుణంగా విశాఖ మాస్టర్ ప్లాన్

**అమరావతి,జూలై23(సమయజ్యోతి):**

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్... మంత్రివర్గ సహచరులతో కలిసి పెట్టుబడుల కోసం చేస్తున్న ప్రయత్నాలు కార్యరూపం దాల్చుతున్నాయి. ఈ క్రమంలో ప్రతిష్టాత్మత సంస్థలను రాష్ట్రానికి రప్పించడంలో మరో అడుగు ముందుకు పడింది. కొత్తగా మరో 4 కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ప్రతిష్టాత్మక సంస్థలైన సిఫీ, సత్వా, బివిఎం, ఎఎన్ఎస్ఆర్ సంస్థలు రూ.20,216 కోట్ల పెట్టుబడులకు ముందుకు రాగా... ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సందర్భంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన సబ్ కమిటీకి చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్ ... సమావేశంలో ఆయా పెట్టుబడులు గురించి వివరించారు. ప్రతిష్టాత్మక సంస్థల రాకతో విశాఖ ఖ్యాతి మరింతగా పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ పెట్టుబడులపై ఆయా సంస్థలతో జరిపిన చర్చలు, వాటి స్థితిగతులు, బలాబలాలు వెల్లడించారు. అనంతరం సిఎం మాట్లాడుతూ... భవిష్యత్ పెట్టుబడులకు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలని అన్నారు. విశాఖలో భూమి లభ్యత తక్కువగా ఉందని... ఇప్పటికే అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ సహా అనేక సంస్థలకు భూములు ఇస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో విశాఖకు వచ్చే సంస్థలకు అనువైన భూమిని చూపాల్సిన అవసరం ఉందన్నారు. మౌలిక వసతుల సమస్యలు రాకుండా ప్రణాళికలు అమలు చేయాలని సిఎం ఆదేశించారు. పూణె, బెంగుళూరు వంటి పట్టణాల్లో ట్రాఫిక్, మౌలిక సదుపాయాల సమస్యలను ఈ సందర్భంగా అధికారులు ప్రస్తావించగా... అటు-వంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. విమానాశ్రయం-రైలు కనెక్టవిటీ-, హైవే రోడ్లు, మెట్రో వంటి వాటిపై ముందస్తు ప్రణాళికలతో అధికారులు పనిచేయాలన్నారు. పూణె, బెంగుళూరు వంటి చోట్ల నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మన దగ్గర తలెత్తకుండా చూడాలన్నారు. కంపెనీలను ఏర్పాటు- చేయడంతో పాటు- సామాన్య ప్రజలు ఆయా ప్రాంతాల్లో నివసించడానికి అవసరమైన ఎకో సిస్టం కూడా ఉండాలనే విషయాన్ని గుర్తుపెట్టుకుని ప్రణాళికలు అమలు చేయాలని సిఎం అన్నారు. సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 200 మందికి ఉపాధి లభించనుంది. రెండవదశలో రూ.15,000 కోట్ల పెట్టు-బడులు... 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. సాత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,500 కోట్ల పెట్టుబడులు పెడుతుండగా, 25,000 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-ఎండాడలో రూ.1,250 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 15,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమి-టె-డ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. తద్వారా 10,000 ఉద్యోగావకాశాలు వస్తాయి. సిఫీ -టెక్నాలజీస్ ప్రముఖ ఐటీ- కంపెనీలలో ఒకటి. ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ -టె-క్నాలజీకి సంబంధించి సొల్యూషన్స్, సర్వీసెస్ ప్రొవైడర్‌గా పనిచేస్తుంది. సిఫీ -టె-క్నాలజీస్ లిమి-టె-డ్ రూ.3,621 కోట్ల టర్నోవర్, సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమి-టె-డ్ రూ.1,114 కోట్ల టర్నోవర్ కలిగివుంది. రెండు ప్రాజెక్టులుగా వివిధ దశల్లో ఏపీలో తమ సంస్థను ఏర్పాటు- చేయనుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తుంది. సత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ రెసిడెన్షియల్, కమర్షియల్ ఐటీ-, ఐటీ-ఈఎస్ పార్కులకు సంబంధించిన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడంలో అనుభవం ఉంది. ప్రస్తుతం 8 నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న సత్వా... 80 మిలియన్ చదరపు అడుగుల మేర కార్యాలయ సముదాయాలను నిర్మిస్తోంది. కపిల్ గ్రూపునకు చెందిన బీవీఎం ఎనర్జీ, రెసిడెన్సీ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ విశాఖలో మినీ స్మార్ట్ టెక్ సిటీ ఏర్పాటు- చేయనుంది. గ్రేడ్ ఏ ప్లస్ ఆఫీస్ స్పేస్, కోవర్కింగ్ స్పేస్, ఎంప్లాయీ రెసిడెన్సెస్ వంటివి ఏర్పాటు- చేయనుంది. కపిల్ గ్రూపు సంస్థకు గతంలో ఫైనాన్సియల్ సర్వీసెస్, స్టార్ హోటల్స్, ఐటీ- పార్క్ల నిర్మాణంలో అనుభవం ఉంది. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ డిజైనింగ్, ఎస్టాబ్లిషింగ్, జీసీసీ ఆపరేటింగ్‌లో మార్కెట్ లీడర్‌గా ఉంది. ఇండియాతో సహా పోలాండ్, యూఏఈలో కూడా కార్యకలాపాలు సాగిస్తోంది. లక్షా 50 వేల మంది ఉద్యోగులతో ఉన్న 12 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ సముదాయం కలిగిఉంది. కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకూ జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల్లో 113 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో పారిశ్రామిక రంగానికి చెందిన 46 ప్రాజెక్టులు, ఇంధన రంగానికి చెందిన 41 ప్రాజెక్టులు, పర్యాటక రంగలో 11, ఐటీ-లో 11, ఫుడ్ ప్రాసెసింగ్ 4 పరిశ్రమలకు చెందిన పెట్టు-బడులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ.5,94,454 కోట్ల విలువైన పెట్టు-బడులు వస్తున్నాయి. అలాగే 5,56,568 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయి.





# ఎఐ ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ

- దీంతో బీసీ హాస్టళ్లలో జవాబుదారీతనం
- త్వరలోనే యాప్ రూపొందిస్తాం
- అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలి
- ఫేస్ రికగ్నేషన్ ద్వారా విద్యార్థుల హాజరు
- సంక్షేమశాఖ అధికారులతో మంత్రి సవిత సమీక్ష

**విజయవాడ,జూలై23(సమయజ్యోతి):**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ చేపట్టనున్నామని, త్వరలోనే దీనికి సంబంధించిన యాప్ రూపొందించనున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఏఐతో బీసీ హాస్టళ్ల జవాబుదారీతనం మరింత పెరగనున్నట్లు- వెల్లడించారు. వచ్చే నెల 30లోగా హాస్టళ్లకు మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆదరణ 3.0 ద్వారా కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు- హోటల్ లో బుధవారం ఆయా జిల్లాల బీసీ సంక్షేమ శాఖాధికారులు, డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ముందుగా బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల నిర్వహణ తీరుతెన్నులను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ వివరించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా అడ్మిషన్లు పూర్తి చేయాలని స్పష్టంచేశారు. ముఖ ఆధారిత గుర్తింపు ద్వారా విద్యార్థుల హాజరులో ఆటంకాలు ఏర్పడితే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి సమస్య పరిష్కారించు కోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా నిర్దేశిరచిన లక్ష్యం మేర అడ్మిషన్లు పూర్తి చేయాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగానే గతం ప్రభుత్వం పెట్టిన డైట్ బిల్లుల బకాయిలు చెల్లించడమే కాకుండా, ఎప్పటికప్పుడు డైట్ బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. హాస్టళ్లలో రాత్రి సమయాల్లో హెచ్ డబ్ల్యూవోలు ఉండాలని స్పష్టంచేశారు. హాస్టళ్ల పనితీరు మరింత మెరుగుపడాలంటే నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. మంత్రిగా తాను అన్ని జిల్లాల్లో ఉన్న బీసీ హాస్టళ్లను, ఎంజేపీ స్కూళ్లను ఎప్పకటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నట్లు- వివరించారు. డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలు తరుచూ హాస్టళ్లను సందర్శించాలని, వీలైతే రాత్రి బస కూడా చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి టూర్ డైరీ రూపొందించాలని, ఆ డైరీని ప్రతి నెలా అయిదో తేదీలోగా రాష్ట్ర కార్యాలయానికి పంపించాలని తెలిపారు. హెచ్ డబ్ల్యూఎస్ లు రాత్రి సమయాల్లో హాస్టళ్లలో తప్పనిసరిగా బస చేయాల్సిందేనని మంత్రి సవిత స్పష్టం చేశారు. విద్యార్థులను బాధ్యతతో సొంత బిడ్డల మాదిరిగా చూసు కోవాలన్నారు. సన్న బియ్యం భోజనంతో విద్యార్థుల ఆనందంగా కడుపు నింపుకుంటు-న్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ హాస్టళ్లలో మరమ్మతులు చేపట్టామని మంత్రి సవిత వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.13 కోట్లు వెచ్చించిందని అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో పలు హాస్టళ్లలో మరుగుదొడ్లు నిర్మిస్తున్నా మన్నారు. ఈ పనులు ఆగస్టు 30వ తేదీ నాటికి పూర్తి చేయాలన్ని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు బిల్లులు అందజేయాలని, దీనివల్ల నిధులు త్వరితగతిన మంజూరు చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లు-, సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని, హాస్టళ్ల జవాబుదారీ తనం మరింత పెంచేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను వినియోగించ నున్నట్లు- మంత్రి సవిత తెలిపారు. ఏఐ ద్వారా మెనూ అమలు, పరిశుభ్రత పర్యవేక్షణ, విద్యార్థులు, సిబ్బంది హాజరు వంటి అంశాలను పర్యవేక్షించనున్నట్లు- తెలిపారు. ఏఐతో హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు- భద్రతతో కూడిన విద్య అందించనున్నట్లు- మంత్రి సవిత వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు స్ఫూర్తితో బీసీ హాస్టళ్ల అభివృద్ధికి పీ4 మోడల్ అమలు చేయనున్నట్లు- మంత్రి సవిత తెలిపారు. మార్గదర్శకులను గుర్తించి, బీసీ హాస్టళ్లను దత్తత ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. హాస్టళ్లలో అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పించడంతో పాటు- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి తమవంతు సాయంగా ముందుకొచ్చే దాతలను గుర్తించాలని మంత్రి సవిత సూచించారు. దాతల ద్వారా సీఎస్ఆర్ నిధులు సేకరించాలన్నారు. బీసీ హాస్టళ్ల అభివృద్ధికి ప్రతి అవకాశాన్నీ వినియోగించు కోవాలని డీబీసీడబ్ల్యూఈవోలను, ఏబీసీడబ్ల్యూఈవోలను మంత్రి సవిత ఆదేశించారు. కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాల అందజేసి, వారి పెంచడానికి సీఎం చంద్రబాబు నాయుడు ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టారని మంత్రి సవిత తెలిపారు. లబ్ధిదారుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక పరికరాలను ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం రూ.1000 కోట్లు- మంజూరు చేసిందన్నారు. మహిళలకు అందజేస్తున్న ఉచిత కుట్టు-శిక్షణ విజయవంతం కావడంపై మంత్రి సవిత సంతృప్తి వ్యక్తంచేశారు. త్వరలోనే మహిళలకు కుట్టు- మిషన్లు అందజేయబోతున్నామన్నారు. కేవలం కుట్టు- మిషన్లు ఇవ్వడంతోనే సరిపెట్టకుండా, వారు తయారు చేసే దుస్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని బీసీ కార్పొరేషన్ అధికారులను మంత్రి సవిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, ఎంజేపీ స్కూళ్ల కార్యదర్శి మాధవీలత, 26 జిల్లాలకు చెందిన డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలు, ఎంజేపీ స్కూళ్ల కన్వీనర్లు, బీసీ కార్పొరేషన్ ఈడీలు తదితరులు పాల్గొన్నారు





# ముగింపు అంచున రోహిత్ శర్మ కెరీర్

ఐసీసీ టీ20 ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీలలో భారత క్రికెట్ జట్టును విజయపథంలో నడిపించిన కెప్టెన్ రోహిత్ శర్మ కెరీర్ ముగింపు అంచున ఉంది. 38 ఏళ్ల రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌తో పాటు టీ20 నుంచి కూడా రిటైర్ అయ్యాడని తెలిసిందే.ఇప్పుడు అతను వన్డేల్లో మాత్రమే ఆడుతున్నట్లు కనిపిస్తోంది. కానీ, ఈ సంవత్సరం టీమిండియా చాలా తక్కువ వన్డే మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అందువల్ల, గౌతమ్ గంభీర్ సన్నిహితుడు రోహిత్ ఫామ్‌పై చాలా ప్రభావం చూపుతుంది. ఇటీవల, భారత జట్టు అనుభవజ్ఞుడైన ఆటగాడు హర్భజన్ సింగ్ కూడా దీని గురించి మాట్లాడాడు. 2027 ఇంకా చాలా దూరంలో ఉందని అతను తన యూట్యూబ్ ఛానెల్‌లో చెప్పుకొచ్చాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇతర ఫార్మాట్లలో ఆడటం లేదు. అయితే, స్థిరంగా క్రికెట్ ఆడకపోతే, ఆట ముందుకు సాగదు. ధోని ఐపీఎల్‌లో ఆడుతున్నా.. గత మూడు సంవత్సరాలుగా అతని ప్రదర్శన గతంలో ఉన్నంతగా లేదు. ఇప్పుడు రోహిత్, కోహ్లీల పరిస్థితి కూడా ఇలాగే మారింది.భారత జట్టు అనుభవజ్ఞుడైన ఆటగాడు రోహిత్ శర్మ భవిష్యత్తు కెరీర్ గురించి అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రోహిత్ శర్మ వయసు ప్రస్తుతం 38 సంవత్సరాలు. అతను వన్డే ప్రపంచ కప్ ఆడే సమయానికి అతనికి 40 సంవత్సరాలు ఉంటుంది. ప్రస్తుతం అతని ఫిట్‌నెస్‌పై చాలా ప్రశ్నలు తలెత్తాయి. కాబట్టి, ఇటువంటి పరిస్థితిలో, అతని బరువు, ఫిట్‌నెస్ కారణంగా అతని పునరాగమనం కష్టంగా అనిపిస్తుంది. హిట్‌మ్యాన్ బ్యాట్ పరుగులు రాబట్టడంలో తరుచుగా విఫలమవుతూనే ఉంది. ఇలాంటి బ్యాటింగ్ కారణంగా, అతను కొన్నిసార్లు జట్టుకు భారంగా మారుతున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, గౌతమ్ గంభీర్ కూడా లయలో లేకుండా జట్టులోకి తిరిగి రావడానికి అతనికి అవకాశం ఇవ్వలేడనేది పెద్ద ప్రశ్నగా మారింది.వీటన్నిటిలో అతి ముఖ్యమైన కారణం మైదానం నుంచి దూరంగా ఉండడం. వాస్తవానికి, భారత జట్టు రాబోయే కాలంలో తక్కువ వన్డే సిరీస్‌లు ఆడవలసి ఉంటుంది. ఇటువంటి పరిస్థితిలో, రోహిత్ శర్మ మైదానానికి దూరంగా ఉంటాడు. ఇది ఆటగాడి ఆటను ప్రభావితం చేస్తుంది.



# పేసర్ అన్షుల్ కంబోజ్ చరిత్ర

టీమిండియా అరంగేట్ర పేసర్ అన్షుల్ కంబోజ్ చరిత్ర సృష్టించాడు. 35 ఏళ్ల తర్వాత మాంచెస్టర్ వేదికగా టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్ర చేసిన భారత ఆటగాడిగా నిలిచాడు. ఐదు టెస్టుల అండర్సన్–సచిన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్‌తో అన్షుల్ కంబోజ్.. అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. భారత్ తరఫున టెస్ట్ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన 318వ ఆటగాడిగా అన్షుల్ కంబోజ్ నిలిచాడు.భారత పేసర్లు ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్ గాయాలతో జట్టుకు దూరం కావడంతో అన్షుల్ కంబోజ్ ఈ అవకాశాన్ని అందుకున్నాడు. ఆకాష్ దీప్ తరహా శైలిలోనే బౌలింగ్ చేయగల సామర్థ్యం ఉండటంతో ప్రసిధ్ కృష్ణను కాదని ఈ యువ పేసర్‌కు టీమిండియా మేనేజ్‌మెంట్ అవకాశం కల్పించింది. దాంతో అనిల్ కుంబ్లే సరసన ఈ యువ పేసర్ నిలిచాడు. 1990లో మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానం వేదికగానే అనిల్ కుంబ్లే టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత అన్షుల్ కంబోజ్.. ఈ మైదానంలో తొలి మ్యాచ్ ఆడుతున్నాడు. ఓవరాల్‌గా ఈ మైదానంలో అరంగేట్రం చేసిన 11వ ఆటగాడిగా అన్షుల్ కంబోజ్ నిలిచాడు. 51 ఏళ్ల తర్వాత ఈ ఘనతను అందుకున్న తొలి భారత పేసర్‌గా రికార్డ్ సాధించాడు. 1974లో మదన్ లాల్ ఇదే మైదానంలో టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు.హర్యానాకు చెందిన అన్షుల్ కంబోజ్.. గత సీజన్ రంజీ ట్రోఫీలో ఒకే ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు తీసి అందరి దృష్టిని ఆకర్షించాడు. దేశవాళీ క్రికెట్‌లో అన్షుల్ కంబోజ్ మెరుగైన రికార్డ్స్ ఉన్నాయి. జయ్ హజారే ట్రోఫీ 2023–24లో హర్యానా విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. 10 మ్యాచ్‌ల్లో 3.58 ఎకానమీతో 17 వికెట్లు పడగొట్టాడు. 30 టీ20ల్లో 19.85 సగటుతో 28 వికెట్లు పడగొట్టాడు. 25 లిస్ట్ ఏ మ్యాచ్‌ల్లో 20.20 సగటుతో 40 వికెట్లు తీసాడు. 24 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 22.89 సగటుతో 79 వికెట్లను ఖాతాలో వేసుకున్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో భారత్ ఏ తరఫున రెండు మ్యాచ్‌ల్లో ఐదు వికెట్లు తీయడంతో పాటు బ్యాటింగ్‌లో హాఫ్ సెంచరీ సాధించాడు. బ్యాటింగ్ సామర్థ్యం కలిగి ఉండటం అతని అదనపు బలం. దాంతోనే అతనికి టీమిండియా మేనేజ్‌మెంట్ అవకాశం కల్పించింది.ఐదు టెస్టుల సిరీస్‌లో 2–1తో వెనుకంజలో ఉన్న టీమిండియా.. సిరీస్ రేసులో నిలవాలంటే ఈ మ్యాచ్ గెలవడం కీలకం. ఈ మ్యాచ్‌లోనూ టాస్ ఓడిన భారత్ బ్యాటింగ్‌కు దిగింది. భారత ఓపెనర్లు కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ నిలకడగా ఆడి తొలి సెషన్‌ను 78/0తో ముగించారు.



# రసెల్‌కు ప్రత్యేక గౌరవం

వెస్టిండీస్ స్టార్ ఆల్?రౌండర్ 37ఏళ్ల అండ్రూ రసెల్ తన ఇంటర్నేషనల్ కెరీర్?లో చివరి మ్యాచ్ ఆడేశాడు. ఆస్ట్రేలియాతో ఐదు టీ20 సిరీస్?లో భాగంగా తాజాగా జరిగిన రెండో మ్యాచ్?తో రసెల్ అంతర్జాతీయ కెరీర్ ముగిసింది. కాగా, స్వదేశంలో జరిగే ఆస్ట్రేలియా సిరీస్?లో రెండు మ్యాచ్?ల తర్వాత కెరీర్ ముగించనున్నట్లు రసెల్ ఇటీవలే ప్రకటన చేశాడు. ఇక తాజా మ్యాచ్?తో రసెల్ 15ఏళ్ల కెరీర్?కు ఎండ్ కార్డ్ పడింది.ఈ మ్యాచ్? ఆరంభానికి ముందు వెస్టిండీస్– ఆస్ట్రేలియా ఆటగాళ్లు రస్సేల్?కు మైదానంలో ఇరువైపులా నిలబడి చప్పట్లతో స్వాగతం పలికారు. అందరికీ అభివాదం చేసుకుంటూ రసెల్ గ్రౌండ్?లోకి వచ్చాడు. అతడికి గోల్డెన్ బ్యాట్ బహుకరించారు. మ్యాచ్ అనంతరం రసెల్ భావోద్వేగానికి లోనయ్యాడు. తనకు ఈ అవకాశం ఇచ్చిన విండీస్ క్రికెట్ బోర్డు, అభిమానులకు థాంక్స్ చెప్పాడు. ‘ఈ అవకాశం వెస్టిండీస్ క్రికెట్ బోర్డుకు నేను కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. సొంత (విండీస్) ప్రేక్షకుల ముందు చివరి మ్యాచ్ ఆడటం చాలా ఆనందంగా ఉంది. వెస్టిండీస్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తూ అనేక మ్యాచ్?లు ఆడటం సంతోషంగా ఉంది. జట్టు భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నా. నాకు ఇన్నేళ్ల కెరీర్?లో మద్దతుగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు’ అని రసెల్ అన్నాడు. కెరీర్?లో చివరి మ్యాచ్?లోనూ రసెల్ ఫైర్ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ మ్యాచ్?లో ఏడో స్థానంలో బ్యాటింగ్?కు వచ్చి రసెల్ రఫ్ఫాడించాడు. 15 బంతుల్లోనే 240 స్ట్రైక్ రేట్?తో 36 పరుగులు చేశాడు. ఇందులో 2 ఫోర్లు, 4 సిక్స్?లు ఉండడం విశేషం. దీంతో విండీస్ 20 ఓవర్లలో 172 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో ఆసీస్ ఈ లక్ష్యాన్ని 15.2 ఓవర్లలోనే రెండే వికెట్లు కోల్పోయి అందుకుంది. జోష్ ఇంగ్లిష్ (78 పరుగులు), కామెరూన్ గ్రీన్ (56) అదరగొట్టారు.2010లో రసెల్ టెస్టు మ్యాచ్?తో అంతర్జాతీయ కెరీర్ ప్రారంభించాడు. శ్రీలంకతో అరంగేట్రం చేశాడు. అయితే రసెల్?కు అదే తొలి, ఆఖరి టెస్టు మ్యాచ్ అయ్యింది. ఎక్కువగా టీ20, వన్డేల్లోనే ఆడాడు. 86 %u%20 మ్యాచ్?లలో వెస్టిండీస్?కు ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో 1122 పరుగులు చేశాడు. అలాగే 61 వికెట్లు పడగొట్టాడు. ఇక 56 వన్డేలు ఆడిన రసెల్ 1034 రన్స్ చేశాడు. 70 వికెట్లు కూల్చాడు. కాగా, వెస్టిండీస్ 2012, 2016లో టీ20 వరల్డ్?కప్ ఛాంపియన్?గా నిలిచింది. ఈ రెండు ప్రపంచకప్ జట్లలో రసెల్ సభ్యుడు.

# కళ్లు చెదిరే షాట్‌తో ఆకట్టుకున్న జైస్వాల్

టీమిండియా స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్.. కళ్లు చెదిరే షాట్‌తో ఆకట్టుకున్నాడు. ఐదు టెస్టుల అండర్సన్–సచిన్ ట్రోఫీలో భాగంగా బుధవారం మాంచెస్టర్ వేదికగా ప్రారంభమైన నాలుగో టెస్ట్‌లో అప్పర్ కట్‌తో ఔరా అనిపించాడు. తొలి సెషన్ ఆటలో ఇంగ్లండ్ స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ వేసిన బౌన్సర్‌ను తనదైన అప్పర్ కట్‌తో బౌండరీ తరలించాడు. ఈ షాట్‌కు జోఫ్రా ఆర్చర్‌తో పాటు ఇంగ్లండ్ ఆటగాళ్లు వావ్.. అంటూ నోరెళ్లబెట్టారు. మూడో టెస్ట్‌లో ఆర్చర్ బౌలింగ్‌లోనే (13, 0) ఔటైన జైస్వాల్.. ఈ మ్యాచ్‌లో మాత్రం ఆ తప్పిదాలను రిపీట్ చేయలేదు.భారత తొలి ఇన్నింగ్స్ 24వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ ఐదో బంతిని ఆర్చర్ బౌన్సర్‌గా సంధించగా.. జైస్వాల్ ఆఖరి వరకు వెయిట్ చేసి అప్పర్ కట్ షాట్ ఆడాడు. ఫస్ట్ స్లిప్ ఫీల్డర్‌పై నుంచి బంతి బౌండరీకి దూసుకెళ్లింది. మరోవైపు నియంత్రణ కోల్పోయి జైస్వాల్ కిందపడిపోయాడు. ప్రస్తుతం ఈ షాట్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. ఈ షాట్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ‘జైస్వాల్..ఏం గుండెరా నీది’అని ఈ షాట్‌ను మెచ్చుకుంటున్నారు. కొంచెం అటు ఇటైనా.. జైస్వాల్ ఔటయ్యేవాడు. రిస్క్ చేసి బంతిని అద్భుతంగా బౌండరీ తరలించాడు. వరుసగా నాలుగో టెస్ట్‌లోనూ టాస్ ఓడిన భారత్.. బ్యాటింగ్‌కు దిగింది. పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు ఆచితూచి ఆడిన ఓపెనర్లు కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ వికెట్ నష్టపోకుండా 26 ఓవర్లలో 78/0 స్కోర్‌తో తొలి సెషన్‌ను ముగించారు. ఇద్దరూ హాఫ్ సెంచరీకి చేరువయ్యారు.





# రోహిత్, కోహ్లీ 2027 వరల్డ్ కప్ వరకు ఆడటం కష్టమే..

ఇండియన్ క్రికెట్ లెజెండ్స్ రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ ఇద్దరూ టెస్టులు, టి20లకు రిటైర్మెంట్ ప్రకటించారు. ఇప్పుడు కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. 2027 వన్డే వరల్డ్ కప్ ( వరకు వీరిద్దరూ వన్డేలు ఆడే అవకాశం ఉంది. అయితే భారత్ మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ మాత్రం అది కష్టమని చెబుతున్నాడు. 2023లో రోహిత్ కెప్టెన్సీలో ఇండియా వరల్డ్ కప్ ఫైనల్ చేరింది. కానీ మరో కప్పు గెలిచే అవకాశాన్ని చేజార్చుకుంది. ఆ తర్వాత భారత్ 2024 %u%20 వరల్డ్ కప్ గెలిచింది. వెంటనే రోహిత్, కోహ్లి షార్ట్ ఫార్మాట్‌కి రిటైర్మెంట్ ఇచ్చేశారు. ఇటీవలే టెస్టుల నుంచి కూడా తప్పుకొన్నారు. ఇద్దరూ వన్డే వరల్డ్ కప్‌పై ఫోకస్ పెట్టారు. అయితే ఇతర ఫార్మాట్లలో ఆడకుండానే అత్యుత్తమ ఫామ్‌లో ఉండటం కష్టమని హర్భజన్ అంటున్నాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇద్దరూ దక్షిణాఫ్రికాలో జరగబోయే 2027 వన్డే ప్రపంచ కప్ వరకు క్రికెట్ ఆడాలనుకుంటున్నారు. వాస్తవానికి ఇద్దరికీ 2023 వన్డే ప్రపంచ కప్ చాలా మెమరబుల్. బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించారు. లీగ్ స్టేజ్‌లో, సెమీ ఫైనల్స్‌లో ఓటమి అనేదే లేకుండా అన్‌బీటెన్‌గా ఇండియా ఫైనల్ చేరింది. కానీ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో అనూహ్యంగా ఓడిపోయింది. ఈ ఓటమి భారత్ ప్లేయర్స్‌ని, ఫ్యాన్స్‌ని తీవ్రంగా కలచివేసింది. దీంతో కోహ్లి, రోహిత్ ఇండియాకు మరో వరల్డ్ కప్ అందించాని బలంగా నిర్ణయించుకున్నారు. 2027లో ట్రోఫీ గెలవాలని పట్టుదలతో ఉన్నారు. భారత మాజీ స్పిన్నర్, ప్రపంచ కప్ విజేత హర్భజన్ సింగ్ తన యూట్యూబ్ ఛానల్‌లో కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ ప్లాన్స్ గురించి తన ఆలోచనలు షేర్ చేసుకున్నాడు. వీరిద్దరూ టి20లు, లేదా టెస్టుల్లో యాక్టివ్‌గా లేరు కాబట్టి, 2027 ప్రపంచ కప్‌లో ఆడటానికి ఇబ్బంది పడవచ్చని అభిప్రాయపడ్డాడు. రెండు ఫార్మాట్‌ల నుంచి వైదొలగడం వల్ల మ్యాచ్ ప్రాక్టీస్ తగ్గవచ్చని, షార్ప్‌గా ఉండటం, అత్యున్నత స్థాయిలో పోటీ పడటం కష్టమవుతుందని చెప్పాడు. ‘వారు ఇతర ఫార్మాట్లు ఆడటం లేదు. మీకు ఎంత కమిట్‌మెంట్ ఉన్నా లేదా మీరు ఎంత గొప్పవారైనా, ఎవరికైనా చాలా కష్టం అవుతుంది. కంటిన్యూగా గేమ్ ఆడకపోతే వెనుకబడిపోతారు’ అని హర్భజన్ వివరించాడు.ఈ విషయాన్ని వివరించడానికి, హర్భజన్ కోహ్లీ, రోహిత్ శర్మ పరిస్థితిని మరొక భారత క్రికెట్ లెజెండ్ ఎంఎస్ ధోనితో పోల్చాడు. 2019 ప్రపంచ కప్ తర్వాత ధోని అంతర్జాతీయ క్రికెట్ నుంచి డి రిటైర్ అయ్యాడు. కానీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (లో ఆడటం కొనసాగించాడు. అయితే ధోని ఇటీవల %ఖూా% సీజన్లలో బ్యాటింగ్‌లో పెద్దగా సక్సెస్ కాకపోవడాన్ని గుర్తు చేశాడు. ధోని ఫామ్ తగ్గుతూ వస్తోందని తెలిపాడు. ‘ధోని ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో ఆడటం మనం చూశాం. గత మూడు సీజన్లలో అతని పర్ఫార్మెన్స్ చూడండి. ఆరు సంవత్సరాల క్రితం ఇండియాకి రెగ్యులర్‌గా ఆడుతున్నప్పుడు ధోనికి, ఇప్పటి ధోనికి మీకు స్పష్టంగా తేడా తెలుస్తుంది.’ అని వివరించాడు. 2025 అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో జరిగే మూడు మ్యాచ్‌ల సిరీస్ కోసం కోహ్లీ, రోహిత్ వన్డే జట్టులోకి తిరిగి రానున్నారు. ఇండియా టాప్ ఆర్డర్‌కు స్థిరత్వం, బలాన్ని తెస్తారు. వరల్డ్ కప్ వరకు ఫ్యాన్స్‌కి వన్డేల్లో మాత్రమే కనిపిస్తారు.



# మూడో మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై విజయం

## వన్డే సిరీస్ భారత మహిళల జట్టు సొంతం

ఇంగ్లాండ్?తో జరిగిన వన్డే సిరీస్?లో భారత మహిళల జట్టు అదరగొట్టింది. సిరీస్?ను 2–1 తేడాతో కైవసం చేసుకుంది. అయితే ఇంగ్లాండ్?లో తొలిసారిగా టీ20 సిరీస్?ను సొంతం చేసుకున్న టీమ్?ఇండియా అమ్మాయిలు ఇప్పుడు వన్డే ఫార్మాట్?లో కూడా అదరగొట్టారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, క్రాంతి గౌడ్ జట్టును విజయతీరాలకు చేర్చారు.కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (102బీ 84 బంతుల్లో 14ఐ4) మెరుపు శతకానికి క్రాంతి గౌడ్ (6/52) సూపర్ బౌలింగ్ తోడవడంతో మంగళవారం చివరిదైన మూడో మ్యాచ్‌లో భారత్ 13 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌పై విజయం సాధించింది. తొలుత భారత్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా.. ఓపెనర్లు స్మృతి మంధాన (45), ప్రతీక రావల్ (26) తొలి వికెట్‌కు 64 పరుగులు జోడించారు. ఇద్దరూ కొద్ది తేడాలో ఔటయ్యారు. అయితే హర్మన్‌ప్రీత్ కీలక ఇన్నింగ్స్ ఆడింది.హర్లీన్ డియోల్ (45)తో మూడో వికెట్‌కు 81 పరుగులు జోడించిన ఆమె, జెమీమాతో నాలుగో వికెట్‌కు 77 బంతుల్లోనే 110 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. అర్ధశతకం కోసం 54 బంతులు ఆడిన హర్మన్‌ప్రీత్ కౌర్?, మరో 28 బంతుల్లోనే శతకాన్నందుకోవడం విశేషం. ఆమె 49వ ఓవర్లో వెనుదిరిగింది. ఆఖర్లో రిచా ఘోష్ (38 నాటౌట్‌బీ 18 బంతుల్లో 3ఐ4, 2ఐ6) చెలరేగింది. హర్మన్‌ప్రీత్‌తో పాటు జెమీమా రోడ్రిగ్స్ (50బీ 45 బంతుల్లో 7ఐ4) మెరవడంతో మొదట భారత్ 5 వికెట్ల నష్టానికి 318 పరుగులు చేసింది. ఆ తర్వాత ఛేదనలో ఇంగ్లాండ్ 49.5 ఓవర్లలో 305 పరుగులకు ఆలౌటైంది. క్రాంతి గౌడ్ అద్భుత బౌలింగ్‌తో ఆ జట్టుకు చుక్కలు చూపించింది. శ్రీ చరణి రెండు వికెట్లు పడగొట్టి రాణించింది.



# రతన్ టాటా కూడా పెళ్లి చేసుకోలేదు : నిత్యామీనన్

బాష తో సంబంధం లేకుండా ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి నిత్యా మేనన్,. ఇప్పుడు 'సార్ మేడమ్' చిత్రంతో మళ్లీ అభిమానుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమా జూలై 25న విడుదల కాబోతున్న సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిత్య, ప్రేమ, సంబంధాల గురించి తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు. నిత్య మాట్లాడుతూ.. 'ఒకప్పటి నా ఆలోచనలతో పోలిస్తే, ఇప్పుడు ప్రేమకు నా జీవితంలో అంత ప్రాధాన్యం లేదు. ప్రేమకు, సోల్‌మేట్‌కు మనం అవసరమని, లేకపోతే జీవితం అసంపూర్ణమని అనుకునే రోజులు నాకు కూడా వచ్చాయి. అలాంటి వ్యక్తిని వెతికిన అనుభవం కూడా ఉంది. కానీ.. కాలక్రమేణా అర్థమైంది.. మన జీవితం ఒక్క వ్యక్తి మీద ఆధారపడి ఉండాల్సిన అవసరం లేదని. ఒక్కరే ఉండటం ఒక లోపం కాదు. రతన్ టాటా కూడా పెళ్లి చేసుకోలేదు కదా! జీవితంలో పెళ్లి జరగకపోయినా మరేదేం ఉండదు. కొన్నిసార్లు తోడు లేదు అనే బాధ కలుగుతుంది, కానీ నేను ఈ స్వేచ్ఛను ఆస్వాదిస్తున్నాను. జీవితంలో అనుభవించిన పాఠాల వల్లే నేను ఈ స్థితిలో ఉన్నాను. ఏదైనా జరిగిన అది మన మంచికే అనుకోవడం నేర్చుకున్నాను' అని అన్నారు. నిత్య మాటలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# 20 ఏళ్లకెరీర్‌లో ఎంతో నేర్చుకున్నా: రెజీనా



సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు నటి రెజీనా. ఆమె పరిశ్రమకు వచ్చి 20 ఏళ్లు అయిన సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. 20 ఏళ్ల కెరీర్‌ను మైలురాయిగా ఎందుకు చూస్తారో అర్థమైందన్నారు. కానీ, తాను కొన్ని విషయాల్లో అగ్రస్థానంలో లేనన్నారు. కొన్నేళ్లుగా వరుసగా తెరపై కనిపించనప్పటికీ 20 ఏళ్లంటే చాలా పెద్ద విషయమని చెప్పారు. గతంలో ఓమారు సంవత్సరంలో నాకు పని చేయాలనిపించలేదు. యాక్టింగ్ మానేయాలనుకున్నాను. అంగీకరించిన ప్రాజెక్ట్‌లు పూర్తి చేశాను. 2018 నుంచి అవకాశాలు వరుస పెట్టాయి. ఒకేతరహా పాత్రల్లో నటించకూడదని నిర్ణయించుకున్నాను. టాలీవుడ్‌లోకి వెళ్లిన తొలినాళ్లలో ఉదయం 6 గంటలకే నాకు డైలాగులు తెచ్చి ఇచ్చేవారు. అప్పుడు నాకు తెలుగు రాదు. దీంతో ఎంతో కష్టపడాల్సి వచ్చింది. అన్ని డైలాగులు కంఠస్థం చేశాను. భావోద్వేగాలను అర్థం చేసుకున్నాను. లైన్ టూ లైన్ నేర్చుకోవడం ప్రాక్టీస్ చేశా. ఇప్పుడు తెలుగు బాగా మాట్లాడగలను. నాకు సినీ నేపథ్యం లేదు. ఇండస్ట్రీకి రావాలనుకున్నప్పుడు నటించి, ఇంటికి వచ్చేయడమే అని భావించాను. కానీ, కాలం గడిచేకొద్దీ పీఆర్‌లు, సోషల్ మీడియా ప్రాధాన్యం గురించి అర్థమైంది. నేను వీటికి చాలా రోజులు దూరంగా ఉన్నాను. నా నటనను చూసి అవకాశం ఇవ్వాలి కానీ, పబ్లిసిటీ చూసి కాదని అనుకున్నాను. కానీ, ఇప్పుడు సోషల్ మీడియా ద్వారానే నా పనిని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్తున్నాను' అని చెప్పారు.




# షెడ్యూల్ ప్రకారమే మిరాయ్ విడుదల

హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్నాడు యువ నటుడు తేజసజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ హీరోగా నటిస్తున్న మరో పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో ఢిల్లీ భామ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. సినిమా కోసం ఎదురుచూస్తున్న వారి కోసం మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ వైబ్ ఉంది అప్‌డేట్ అందించారు. వైబ్ ఉంది అంటూ సాగే మెలోడీ ట్రాక్‌ను జులై 26న తెలుగుతోపాటు– పలు ప్రధాన భాషల్లో విడుదల చేయనున్నట్టు– ప్రకటించారు. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో తేజ సజ్జా, రితికా నాయక్ రొమాంటిక్ ఫోజులో ఉండటం చూడొచ్చు. మిరాయి అనుకున్న షెడ్యూల్ ప్రకారమే 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో విడుదల కానున్నట్టు– ప్రకటించి సినిమా వాయిదా పుకార్లకు చెక్ పెట్టారు మేకర్స్. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ–జీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని ఇప్పటికే వార్తలు రాగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ– రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.




# హాట్‌కేకుల్లా అమ్ముడైన హరిహర వీరమల్లు టిక్కెట్లు

**పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన పిరియాడికల్ యాక్షన్ చిత్రం హరిహర వీరమల్లు మరికొన్ని గంటల్లో థియేటర్స్ లో అడుగుపెడుతోంది. ఈ సినిమా అడ్వాన్స్ సేల్స్‌లో దూసుకెళ్తోంది..**




నైజాం ఏరియాలో నేటి నుండి అన్ని షోస్ కు అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా హౌస్ ఫుల్స్ తో దూసుకెళ్తోంది. ఇక ఈ సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో రాత్రి 9.30 గంటలకు ప్రీమియర్స్ వేయబోతున్నారు. ఏపీలో ఇప్పటికి బుకింగ్స్ ఓపెన్ చేయగా సోల్డ్ అవుట్ అయ్యాయి. కానీ నైజాం లో పంపిణీదారులకు, ఎగ్జిబిటర్స్ కు మధ్య చిన్న తకరారు నడుస్తోంది. దాంతో ప్రీమియర్స్ బుకింగ్స్ ఓపెన్ చేయలేదు. అయితే ఇప్పుడు ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పడింది. హైదరాబాద్ లోని సింగిల్ స్క్రీన్స్‌కు సంబందించి బుకింగ్స్ ఓపెన్ చేసారు. కానీ ఇలా ఓపెన్ చేయడం అలా నిమిషాలలోనే టికెట్స్ బుక్ అవడం జరిగాయి. ఒక రకంగా చెప్పాలంటే పవర్ స్టార్ సినిమా అందరి కంటే ముందే చూసేయాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టికెట్స్ హాట్ కేకుల్లా బుక్ అవుతున్నాయి. ఇప్పటివరకు కేవలం అడ్వాన్స్ బుకింగ్స్ లోనే వరల్డ్ వైడ్ గా రూ. 29.5 కోట్లు– రాబట్టింది. ఇందులో కేవలం పాన్ ఇండియా వారీగా 4,388 షోస్ కు గాను రూ. 18.11 కోట్లతో 40.04శాతం ఆక్యుపెన్సీ రాబట్టింది.

# పవన్ స్వాగ్ అంటే ఇష్టం: నారా లోకేశ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు జోరు చూస్తుంటే గత సినిమాల తాలూకు రికార్డులు బద్దలు కొట్టేలా ఉన్నాడు. మొదటి రోజు ఓపెనింగ్స్ ఊహించిన దానికి మించి ఉండేలా కనిపిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ చూసిన హరిహర వీరమల్లు హంగామా కనిపిస్తోంది. పవర్ స్టార్‌ను ఎప్పుడెప్పుడు స్క్రీన్ మీదా చూస్తామా అని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. మరికొన్ని గంటల్లో హరిహరుడు వీరతాండవం చేయబోతున్నాడు. కాగా హరిహర వీరమల్లుకు అటు– సినీ ప్రముఖులు.. ఇటు– రాజకీయ ప్రముఖులు తమ అబినందనలు తెలుపుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఐటి మినిస్టర్ నారా లోకేష్ హరిహర వీరమల్లుకు విషెష్ తెలియజేస్తూ 'మా పవన్ అన్న సినిమా హరిహర వీరమల్లు విడుదల సందర్భంగా సినిమా నిర్మాణంలో పాలుపంచుకున్న చిత్ర బృందానికి అభినందనలు. పవర్ స్టార్ అభిమానుల్లాగే నేనూ ఈ సినిమాను చూసేందుకు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నాను. పవనన్న, ఆయన సినిమాలు, ఆయన స్వాగ్ నాకు చాలా చాలా ఇష్టం. పవర్ స్టార్ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో 'హరిహర వీరమల్లు' అద్భుత విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన వ్యక్తిగత ఖాతాలో టీ–÷–వట్ చేసారు. నారా లోకేష్ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నారా లోకేష్ కు కృతజ్ఞలు తెలుపుతూ కామెంట్స్ చేస్తున్నారు. నేడు ప్రీమియర్స్ తో విడుదల కానున్న హరిహర వీరమల్లు సినిమాను పవర్ స్టార్ తో కలిసి నారా లోకేష్ స్పెషల్ చూడబోతున్నట్టు– సమాచారం.

# ఛత్రపతి ప్రాజెక్టును రద్దు చేసుకున్నాం: అమిత్ రాయ్

మరాఠా చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ బయోపిక్‌లో బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌కు అమిత్ రాయ్ దర్శకత్వం వహించబోతున్నట్లు– బాలీవుడ్ మీడియాలో పలు కథనాలు వెల్లడయ్యాయి. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ రద్దయినట్లు దర్శకుడు అమిత్ రాయ్ ప్రకటించాడు. ఈ ప్రాజెక్ట్ నిలిచిపోవడానికి గల ఖచ్చితమైన కారణాలను ఆయన వెల్లడించనప్పటికీ, బాలీవుడ్ పరిశ్రమపై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమ క్రూరమైందని విమర్శించారు. పరిశ్రమలో జరిగిన అనుభవం తనకు ఒక పాఠం నేర్పించిందని, అందుకే తన తదుపరి చిత్రాన్ని తానే నిర్మించుకోవాలని నిర్ణయించుకున్నానని అమిత్ రాయ్ తెలిపారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685